# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




వినయంలేని విద్య
సుగుణంలేని రూపం
ఉపయోగం కాని ధనం
శౌర్యంలేని ఆయుధం
ఆకలిలేని భోజనం
పరోపకారం చేయని జీవితం వ్యర్థం


తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | బుధవారం | 11.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం


# కరోనా మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు

- కొవిడ్ వ్యాక్సిన్ ప్రజల ప్రాణాలను కాపాడింది
- సుప్రీంకోర్టుకు వివరించిన కేంద్ర ప్రభుత్వం
- వ్యాక్సిన్ వల్ల తమ పిల్లలు మృతి చెందారంటూ పిటిషన్



న్యూఢిల్లీ,ప్రజాభూమి

కరోనా సమయంలో కొవిడ్ వ్యాక్సిన్ ప్రజల ప్రాణాలను కాపాడిందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు తెలిపింది. కరోనా వ్యాక్సిన్ కారణంగా తమ పిల్లలు మృతి చెందారంటూ ఇద్దరు మహిళల తల్లిదండ్రులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీవీ వరాలేతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీ వాదనలు వినిపించారు. కొవిడ్-19 మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు అన్నారు. వ్యాక్సిన్ పంపిణీ కారణంగా ప్రజల ప్రాణాలు మిగతా 2లో..

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

# ప్రజా ప్రభుత్వం

- ఎన్ని ఇబ్బందులొచ్చినా ప్రజావాణి కొనసాగిస్తాం
- కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్, ప్రజాభూమి

ప్రజావాణి కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత మెరుగు పరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన మిగతా 2లో...

## ఈనెల 17న తెలంగాణలో

# రాష్ట్రపతి పర్యటన

21వరకు శీతాకాల విడిదికి రానున్న ముర్ము
ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష

హైదరాబాద్, ప్రజాభూమి

ఈ నెల 17 నుంచి తెలంగాణలో రాష్ట్రపతి పర్యటించను న్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లో ఉంటారని సీఎస్ తెలిపారు. రాష్ట్రపతి పర్యటనను సంతృప్తికరంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తగిన రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను శాంతికుమారి ఆదేశించారు. పాములు పట్టేవారిని నియమించి పాము పట్టే పనిని ముందుగానే పూర్తి చేయాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రపతి నిలయంలో మిగతా 2లో...



## తెలంగాణ నేతన్నలకు

# శుభవార్త

- త్వరలోనే చేనేత రుణమాఫీ
- మంత్రి తుమ్మల కీలక ప్రకటన



2 లో

## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల

# ఇన్సూరెన్స్

- ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం
- ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం



న్యూఢిల్లీ,ప్రజాభూమి

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆటో డ్రైవర్లపై ఆమ్ ఆద్మీ పార్టీ-ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం కురిపించారు. ఢిల్లీ ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల వరకు లైఫ్ ఇన్సూరెన్స్ ప్రకటించారు. దీంతో పాటు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా కూడా ప్రకటించారు. అంతేకాకుండా ఆటో డ్రైవర్ల కూతుళ్ల పెళ్లిళ్లకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆటోవాలాలకు యూనిఫాం అలవెన్స్ కింద ఏడాదికి మిగతా 2లో...

## రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్‌పై

# అవిశ్వాస తీర్మానం



2 లో

# సంజయ్ మల్హోత్రకు అభినందనలు

- మల్హోత్రకు అపారమైన అనుభవం ఉంది
- సైబర్ సెక్యూరిటీ ఆర్బీఐ ముందున్న అతిపెద్ద సవాల్
- ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ వెల్లడి
- ఆర్బీఐ గవర్నర్‌గా చివరిరోజు శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు

2 లో



# కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే

కేటీఆర్, కవితకు కుక్క కూడా ఓటు వేయదు
బీజేపీ ఎంపీ అర్వింద్ తీవ్రవ్యాఖ్యలు

హైదరాబాద్, ప్రజాభూమి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, కవితలకు వచ్చే ఎన్నికల్లో కుక్క కూడా ఓటు వేయదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమేనని గుర్తుంచుకోవాలని సూచించారు. తాను ఎప్పుడూ ఫైర్ బ్రాండ్‌నే అని మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా మిగతా 2లో..



# కరోనా మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు

మొదటిపేజీ తరువాయి

నిలబడ్డాయన్నారు. వ్యాక్సినేషన్, దాని దుష్ప్రభావాల అంశాన్ని సుప్రీంకోర్టు ఇప్పటికే సమగ్రంగా పరిశీలించిందన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... వ్యాక్సిన్ విషయంలో ఎలాంటి వివాదం లేదని, కానీ ఆ వ్యాక్సినేషన్ తర్వాతే వారు చనిపోయారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వీరి మృతిపై నిపుణులతో కూడిన వైద్య బృందాన్ని ఏర్పాటు చేయడం, పోస్టుమార్టం నివేదికను ఇవ్వడం, నిర్దేశించిన కాల వ్యవధిలో దర్యాప్తు పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఇరువురి వాదనలు విన్నసుప్రీంకోర్టు పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తున్నట్లు తెలిపింది.

## కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే

మొదటిపేజీ తరువాయి

చెప్పారు. నా బండి నా చేతిలోనే ఉందని... సమయాన్ని బట్టి తాను గేర్ మారుస్తానని, అప్పుడే స్పీడ్ మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం పేరుతో పిచ్చి రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

## సంజయ్ మల్హోత్రకు అభినందనలు

న్యూఢిల్లీ, ప్రజాభూమి

సైబర్ సెక్యూరిటీ అంశం సవాల్‌గా మారుతోందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ అన్నారు. ఆర్బీఐ గవర్నర్‌గా తన చివరిరోజున విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్త ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్న సంజయ్ మల్హోత్రకు అభినందనలు తెలిపారు. ఆయనకు అపారమైన అనుభవం ఉందని, సీబీడీసీ, యూఎల్ఎక్స్ వంటి ఆర్బీఐ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, సైబర్ సెక్యూరిటీ ఆర్బీఐ ముందున్న అతిపెద్ద సవాల్ అన్నారు. సైబర్ హెచ్చరికలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కొత్త టెక్నాలజీని ఉపయోగించే అంశంపై దృష్టి సారించాలన్నారు. అలాగే, ద్రవ్యోల్బణం, వృద్ధి మధ్య సమతుల్యతలను పునరుద్ధరించడం అత్యంత ముఖమైన విషయమన్నారు. గత నాలుగేళ్లుగా కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, దీంతో గత అక్టోబర్‌లో ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ఠస్థాయి 6.21 శాతానికి పెరిగిందన్నారు.ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర బ్యాంకు బృందానికి ఆయన ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు పదవీ విరమణ చేయనున్నానని... ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన వారికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు. దేశానికి సేవ చేసే అవకాశం కల్పించిన మోదీకి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. ఆర్థికమంత్రిత్వ శాఖ, ఆర్బీఐ మధ్య గత ఆరేళ్లుగా సమన్వయం బాగుందని పేర్కొన్నారు.

## ఈనెల 17న తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన

మొదటిపేజీ తరువాయి

24 గంటలూ పాములు పట్టే బృందాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశించారు. అలాగే, జీహెచ్ఎంసీ సమన్వయంతో ఆర్‌పీ నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. తేనెటీగలను పట్టుకోవడం ముందుగానే జరిగేలా చూడాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్రపతి నిలయం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, జారీ చేసినవన్నీ ముందుగానే పరిష్కరించేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్తు ప్రణాళికను రూపొందించాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అవసరమైన బారికేడ్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని R & B శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని MAUD శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు.


## రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం

న్యూఢిల్లీ, ప్రజాభూమి

రాజ్యసభ నుంచి తాము తరచూ వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి ఛైర్మన్ ధన్‌ఖర్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై ఇండియా కూటమి పార్టీలైన తృణమూల్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్ వాదీపార్టీ, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలకు చెందిన 50 మంది కిపైగా ఎంపీలు సంతకాలు చేశారు. ఎంపీలు సంతకాలు చేసిన ఈ నోటీసులను రాజ్యసభ సెక్రటేరియట్‌కు సమర్పించారు. ఛైర్మన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం భారత పార్లమెంటరీ చరిత్రలోనే ఇది మొదటిసారి. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు లేచి నిలబడినపుడు ఛైర్మన్ ఆయనకు అవకాశం ఇవ్వాలని, కాని కాంగ్రెస్ అధ్యక్షుడు, సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే లేచి నిలబడగానే మైక్రోఫోన్‌ను ఛైర్మన్ తరచు కట్ చేస్తున్నారని విపక్ష ఎంపీలు వాదిస్తున్నారు. పార్లమెంటరీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం సభ నడవాలని, కాని తాము ఫిర్యాదు చేసిన ప్రతిసారి తమను ఛాంబర్‌లోకి పిలిచి సర్దుబాటు చేసేందుకు ఛైర్మన్ ప్రయత్నిస్తున్నారే తప్ప నిబంధనలను పాటించాలని భావించడం లేదని సీనియర్ ప్రతిపక్ష నాయకుడు ఒకరు తెలిపారు.

## ఇండియా కూటమికి మమతాబెనర్జీ నాయకత్వాన్ని సమర్థిస్తున్నా : లాలూ ప్రసాద్‌యాదవ్

న్యూఢిల్లీ,ప్రజాభూమి



ఇండియా కూటమికి నాయకత్వాన్ని వహించే విషయంలో బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి సపోర్టు ఇస్తున్నట్లు ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ తెలిపారు. ఇండియా కూటమిని నడిపించే బాధ్యత ఆమెకు అప్పగించాలన్నారు. కూటమికి నాయకత్వం వహించేందుకు రెడీ ఉన్నట్లు తృణమూల్ కాంగ్రెస్ నేత మమతా బెనర్జీ ఇటీవల పేర్కొన్నారు. కూటమి వ్యవహరిస్తున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేసిన ఆమె.. అవకాశం వస్తే ఛార్జ్ తీసుకోనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అభ్యంతరాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని, ఇండియా కూటమిని లీడ్ చేసేందుకు మమతాకు అనుమతి ఇవ్వాలని లాలూప్రసాద్ తెలిపారు.

# ట్రంప్ హెచ్చరికలకు చైనా దీటుగా సమాధానం

- అమెరికా-చైనా మధ్య పన్నులు ఉండవు
- టెక్ యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరు
- తమ ప్రయోజనాలను రక్షించుకుంటామన్న జిన్‌పింగ్

న్యూఢిల్లీ, ప్రజాభూమి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలకు.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. అమెరికా-చైనా వాణిజ్యం గురించి ప్రస్తావించిన ట్రంప్.. చైనా వస్తువులపై భారీగా పన్నులు వేస్తానంటూ పేర్కొన్నారు. అయితే తాజాగా ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన జిన్‌పింగ్ అమెరికా-చైనా మధ్య పన్నులు, టెక్ యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరని స్పష్టం చేశారు. అదే సమయంలో తమ చైనా ప్రయోజనాలను రక్షించుకుంటామని జిన్‌పింగ్ తేల్చి చెప్పారు.మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడి కుర్చీలో కూర్చోనున్న రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్.. దౌత్యపరంగా, వాణిజ్యం సహా ఇతర రంగాల్లో అమెరికాతో వివిధ దేశాలకు ఉన్న సంబంధాలపై తన విజన్‌ను బయటపెడుతున్నారు. అయితే తాను అధికారంలోకి వస్తే.. కొన్ని దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై భారీగా ట్యాక్స్‌లు విధిస్తానని ఇప్పటికే ప్రకటించారు. ఇందులో భారత్, చైనాలు కూడా ఉన్నాయి. అయితే ఈ విషయంపై తాజాగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కౌంటర్ ఇచ్చారు. చైనా-అమెరికా మధ్య వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరని జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. ట్యాక్స్, టెక్ యుద్ధాల్లో ఎవరూ విజయం సాధించలేరని స్పష్టం చేశారు.పన్నుల యుద్ధం, వాణిజ్య యుద్ధం, టెక్నాలజీ వార్ అనేవి ఆర్థిక చట్టాలకు విరుద్ధంగా నడుస్తాయని.. ఇందులో ఎవరూ విజేతలు ఉండరని తాజాగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పేర్కొన్నారు. వరల్డ్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి 10 అంతర్జాతీయ సంస్థల అధినేతలతో భేటీ అయిన జిన్‌పింగ్.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే తమ సొంత వ్యవహారాలతోపాటు అభివృద్ధి, భద్రత, సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుకునేందుకు చైనా కట్టుబడి ఉన్నట్లు జిన్‌పింగ్ చెప్పారు. ఈ సందర్భంగా ప్రస్తుతం చైనాలో కొనసాగుతున్న ఆర్థిక మందగమనంపై స్పందించిన జిన్‌పింగ్.. ఈ సంవత్సరం 5 శాతం ఆర్థిక వృద్ధి సాధిస్తామనే లక్ష్యం అందుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో చైనా కీలక పాత్ర పోషించడం కొనసాగుతుందని ఈ సందర్భంగా జిన్‌పింగ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్న జిన్‌పింగ్.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నిర్మించేందుకు అన్ని దేశాలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. అయితే కొన్ని రోజుల క్రితం జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన డొనాల్డ్ ట్రంప్.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మాట్లాడినట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే జిన్‌పింగ్‌తో మాట్లాడానని.. ఆయన బాగా కలిసిపోయినట్లు ట్రంప్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. కానీ చైనా మాత్రం ఈ విషయాన్ని స్పష్టం చేయలేదు.అమెరికా ఎన్నికల ప్రచారంలోనే.. తాను అధికారంలోకి వస్తే చైనా ఎగుమతులపై 60 శాతం పన్నులు విధిస్తానని డొనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఫెంటానిల్‌ను అరికట్టడంలో చైనా విఫలమైతే అదనంగా మరో 10 శాతం ట్యాక్స్‌లు వేస్తానని తీవ్ర హెచ్చరికలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలతో చైనా కూడా గట్టిగానే స్పందిస్తోంది. చట్టాన్ని ఉల్లంఘించి అమెరికాకు చెందిన చిప్ తయారీ సంస్థ ఎన్‌విడియాపై దర్యాప్తు చేయనున్నట్లు చైనా తాజాగా ప్రకటించింది. చైనా చిప్ తయారీ రంగంపై అమెరికా విధించిన ఆంక్షలకు ప్రతీకారంగానే చైనా ఈ చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.

## తెలంగాణ నేతన్నలకు శుభవార్త

హైదరాబాద్, ప్రజాభూమి

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసినట్లు చెప్పారు. మొత్తం 4 విడతల్లో దాదాపు 25 లక్షల రైతుల అకౌంట్లలో రూ.22 వేల కోట్ల నగదు జమ చేసినట్లు చెప్పారు. తాజాగా... తెలంగాణలోని నేతన్నలకు సైతం మంత్రి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో చేనేత రంగం సమగ్రాభివృద్ధికి రూ.238 కోట్లతో చేనేత అభయహస్తం పథకాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అన్నదాతల మాదిరిగానే చేనేత కార్మికులకూ రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామన్నారు. ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే చేనేత రుణమాఫీ అమలుచేస్తామన్నారు. ‘ చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని ప్రభుత్వశాఖలు తమ అవసరాల కోసం చేనేత వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలి. ప్రైవేటుసంస్థల వద్ద కొనుగోలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత, జౌళి శాఖకు సంబంధించిన బకాయిలను చెల్లించలేదు. దాంతో ఆ భారం మా ప్రభుత్వంపై పడింది. రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలు, ఇతర పథకం కింద రూ.428 కోట్లు విడుదల చేశాం. నేతన్నకు చేయూత పథకం కింద మరో రూ.290.09 కోట్ల బకాయిలు విడుదల చేశాం. మరమగ్గాల పథకం కింద చేనేతలను ఆదుకునేందు రూ.5.45 కోట్లు, 10 శాతం నూలు సబ్సిడీ కింద మరో రూ.37.49 కోట్లు, పావలావడ్డీ కింద రూ.1.09 కోట్లు చేనేతల సంక్షేమానికి విడుదల చేశాం.’ అని మంత్రి తుమ్మల వెల్లడించారు. చేనేత కార్మికుల ఉపాధి కోసం.. ప్రతి ఏడాది 64.70 లక్షల మంది స్వయంసహాయక సంఘాల మహిళలకు రెండు చొప్పున ఏకరూప చీరల పంపిణీ పథకాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. జాతీయ చేనేత సాంకేతిక సంస్థ కి త్వరలోనే శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేసారు. చేనేతలను ఆదుకుంటామని.. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

ఏడాది పూర్తయిన సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి పలు సూచనలు స్వీకరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి పోయిందని.. భట్టి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని భట్టి వివరించారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రజావాణి ఏర్పాటు చేశామని.. నిరంతర పర్యవేక్షణతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుందని భట్టి అన్నారు. అదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలకు పరిష్కారం తమ ప్రభుత్వం చూపిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి సోలార్ పవర్ ఇస్తాం అని భట్టి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా వాణి మొదలై నేటికీ ఏడాది పూర్తయింది. ఏడాది కాలంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజావాణి.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో సమస్యలకు పరిష్కారం చూపింది. ఏ శాఖలో సమస్య ఉన్న ప్రజావాణి పరిష్కారం చూపుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు కూడా ప్రజావాణి ద్వారా సంబధిత హాస్పటల్‌కి పంపి చికిత్స చేసుకోవచ్చున్నారు. స్కాలర్షిప్ సమస్యలను ప్రజావాణి తీర్చిందని భట్టి తెలిపారు. గల్ఫ్ కార్మిక బాధితులకు ప్రజావాణి ద్వారా సహాయం అందిందన్నారు.

## ఆశావర్కర్లను పరామర్శించిన కేటీఆర్

- పోలీసుల పద్ధతి ఇది కాదు : కేటీఆర్

హైదరాబాద్, ప్రజాభూమి



పోలీసులు ఆశావర్కర్ల పట్ల ప్రవర్తించిన తీరు పద్ధతి కాదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. పోలీసుల దాడిలో గాయపడి ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆశా వర్కర్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరామర్శించారు. ఎవరికీ భయపడవద్దని, మీకు మేం అండగా ఉన్నామని ఈ సందర్భంగా ఆయన వారికి ధైర్యం చెప్పారు. అందరి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ ఆశావర్కర్ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు తమ వేతనాన్ని రూ.18 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్‌లు సోమవారం హైదరాబాద్‌లో ధర్నాకు దిగారన్నారు. ధర్నాలో ఉన్న ఆశావర్కర్లను చెదరగొట్టేందుకు పోలీసులు దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. మహిళలు అన్న గౌరవం లేకుండా మగ పోలీసులు వారిపై దౌర్జన్యం చేశారని, చీరకొంగులు లాగి అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు.

## మరోసారి హస్తినకు సీఎం రేవంత్

- పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం
- రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించే అవకాశం
- గ్రాంట్ల విడుదల చేయాలనీ కేంద్ర మంత్రులను కోరే అవకాశం

హైదరాబాద్, ప్రజాభూమి



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా.. కుటుంబ సమేతంగా హస్తినకు వెళున్నారు రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు తెలిపారు. కాగా.. మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం కానున్నారు. అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు. జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా.. దానికి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్యక్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్టు తెలుస్తోంది. ఓవైపు.. బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా.. మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఇప్పటికే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్లు కూడా తీసుకున్నట్టు సమాచారం. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగానే.. సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేతలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై చర్చించే అవకాశం ఉండటంతో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉండన్నట్టు సమాచారం. వీటితో పాటు.. రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా వినిపించే.. ఇప్పుడో అప్పుడో అంటూ ఊరించే.. మంత్రివర్గ విస్తరణ అంశం కూడా అధిష్ఠానం దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండొచ్చున్న చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణపై ఈసారైనా ఓ నిర్ణయం వెలువడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫ్యామిలీ టూర్.. ఇటు పొలిటికల్ టూర్ రెండూ కలిపి మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడపనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

మొదటిపేజీ తరువాయి

రెండు సార్లు రూ.2,500 చొప్పున ఇస్తామని చెప్పారు. ఆటో డ్రైవర్ల పిల్లలకు ఉచిత కోచింగ్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం కోండ్లి నియోజకవర్గంలోని ఓ ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులతో కేజ్రీవాల్ మధ్యాహ్న బోజనం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం హామీలు ప్రకటించారు. ఈ సందర్భంగా ‘పూచో’ యాప్‌ను ప్రారంభించారు అరవింద్ కేజ్రీవాల్. రిజిస్టర్డ్ ఆటో డ్రైవర్ల మొబైల్ నంబర్స్‌తో ఓ డేటాబేస్‌ను దిల్లీ ఇంటిగ్రేటెడ్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ సిస్టమ్ అభివృద్ధి చేసింది. ఈ యాప్ ద్వారా ప్రయాణికులు డ్రైవర్ నంబర్‌కు కాల్ చేసి రైడ్ బుక్ చేసుకోవచ్చు.ఇదిలా ఉండగా, దిల్లీలో ఉన్న 70 అసెంబ్లీ స్థానాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ, కాంగ్రెస్‌తో హోరాహోరీగా పోరాడుతున్న ఆప్, వరుసగా మూడోసారి అధికారాన్ని దక్కించుకోవాలని తహతహలాడుతోంది.

# మానకొండూర్ నియోజకవర్గానికి రూ.100 కోట్లతో కొత్త పనులు

- నిధుల మంజూరుకు మంత్రి కోమటిరెడ్డి హామీ
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

రోడ్లు,భవనాలశాఖ ద్వారా మానకొండూర్ నియోజకవర్గంలో వంద కోట్ల రూపాయలతో కొత్త పనులు చేపట్టనున్నట్టు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో నియోజకవర్గంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులే కాకుండా కొత్త పనులకు నిధుల మంజూరు, పెండింగ్ పనుల పూర్తి చేయించాలని కోరుతూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆయన ఛాంబర్ లో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి వినతిపత్రం అందజేశారు. మానకొండూర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు విడుదల చేయాలని, గతంలో మంజూరై పెండింగ్ లో ఉన్న పనులతోపాటు





కొత్త పనులకు నిధులు మంజూరు చేయాలని డాక్టర్ కవ్వంపల్లి మంత్రిని కోరారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులు,అందుకు అవసరమైన నిధులు తదితర అంశాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సుదీర్ఘంగా చర్చించారు. మానకొండూర్ నియోజకవర్గంలో గతంలో మంజూరైన పనులు చాలావరకు అసంపూర్తిగా మిగిలి ఉన్నాయని, ఆ పనులను వెంటనే చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసి వాటిని పూర్తి చేసేలా చూడాలని ఆయన మంత్రిని కోరారు. మానకొండూర్ నియోజకవర్గంలో వర్షాకాలంలో కాజ్ వే లపై వరద నీరు ప్రవహించి చాలా గ్రామాలకు, మండలాలకు రాకపోకలు సాగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. వర్షా కాలంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని హై లెవెల్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.దీనికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ మొదటి దశలో 100 కోట్ల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా పెండింగ్ పనులు పూర్తి చేసేలా అధికారులతో మాట్లాడుతానని మంత్రి కోమటిరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి హామీ ఇచ్చారు.మంత్రిని కలిసినప్పుడు ఎమ్మెల్యే వెంట ఇల్లంతకుంట మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మోటార్ సైకిళ్ళ దొంగలు అరెస్ట్ రిమాండ్ కి తరలింపు



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ రూరల్ మండలం బాలరాజ్ పల్లి కి చెందిన ఆసరి శ్రీకాంత్ అనే వ్యక్తి మోటార్ సైకిల్ దొంగతనం కి గురి అయింది అని 2023 డిసెంబర్ నెలలో ఫిర్యాదు రాగ కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా ఈ రోజు అనగా తేది : 07.12.2024 న మర్రిపల్లి గ్రామం దగ్గర నిందితుల ను పట్టుకొని విచారించగా, దొంగతనం చేసినారు అని నిరూపణ కాగా అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్టు వేములవాడ ఏఎస్పీ శేశాద్రిని రెడ్డి ఐపిఎస్ తెలిపారు. కేసు వివరాలు ఇలా వున్నాయి, నిందితుడు దుద్దేటి వేణు కారు నడుపుకుంటూ జీవిస్తాడు డబ్బులు సరిపోనందున ఎలాగైనా డబ్బులు సంపాదించాలని రామన్నపేట గ్రామానికి చెందిన మామిండ్ల రాకేష్ తో కలిసి వేములవాడ రూరల్ మండలంలోని బాలరాజు పల్లి గ్రామం లో ఒక ఇంటి ముందు వున్న %=%1 5 బ్లూ కలర్ %టూ23 జు% 7101 అను దానిని దొంగతనం చేసి దాచి పెట్టి తర్వాత మళ్లీ 2024 ఫెబ్రవరి మూడవారంలో వేములవాడలోని రెండవ బైపాస్ నల్ల పోచమ్మ రోడ్డు వద్ద వేణు, రాకేష్ మరియు రామన్నపేట కు చెందిన గరువుల దేవేందర్ లు కలిసి అక్కడ ఉన్న %టూ% 23 8557 పల్సర్ బండిని, తర్వాత 2024 మర్చి చివరివారం లో సిద్దిపేట కు వెళ్లి అక్కడ శివ సాయి అంబేద్కర్ నగర్ ఏరియాలో ఇంటి ముందు పెట్టిన %=1 5 -టూ 08 జీచీ% 8732 అను బండిని దొంగతనం చేసి %=%-1 5 బండ్లను అమ్ముటకు కోరుట్ల కు వెళుతుండగా ఈ రోజు మర్రిపల్లి వద్ద వేములవాడ రూరల్ పోలీసు వారు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించటం జరిగింది..

# ప్రమాదకరంగా మారిన మూలమలుపులు



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ రూరల్

వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. కనీసం సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి పూట ప్రమాదాలు జరుగుతున్నాయి. మండల వ్యాప్తంగా దాదాపు 10కి పైగా మూలమలుపులు ఉన్నాయని, ఎక్కడా సూచిక బోర్డులు లేవని వాహనదారులు తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## వేములవాడ పట్టణంలోని భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ డిజైన్ మార్పు కొరకు అఖిలపక్ష సమావేశం

- అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ వేములవాడ

ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ



వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ డిజైన్ మార్పు కొరకుసమావేశాన్ని నిర్వహించుకున్న ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వేములవాడ పట్టణం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా కొరకు రూపొందించిన డిజైన్ను మార్చాలని, అంబేద్కర్ విగ్రహ అభివృద్ధికి పై ఉన్న వివిధ అభిప్రాయాలను తొలగించాలని అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించుకున్నామన్నారు. అంబేద్కర్ విగ్రహ చౌరస్తా సుందరీ కరణ డిజైన్ కొరకు ప్రజా సంఘాల అభిప్రాయాన్ని వేములవాడ నియోజ కవర్గం శాసనస భ్యులు ఆదిశ్రీనివాస్ సేకరించాలని వారు కోరుకున్నారు, పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాన్ని 1995లో ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేతులమీదుగా ఆవిష్కరించబడిన విగ్రహాన్ని గత 30 సంవత్సరాల నుండి అభివృద్ధి చేయకపోవడం చాలా బాధాకరమని, ఇప్పుడు చేస్తున్న అంబేద్కర్ గార్డెన్ సెంటర్ పాయింట్లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అఖిలపక్ష సమావేశంలో ఒక నిర్ణయాన్ని తీసుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి రామచందు, గోలి మహేష్, దుమ్మ ఆనంద్, సంటి అంజి బాబు, గుండా థామస్, మూలే కిషోర్, బొడ్డు రాములు, జక్కుల యాదగిరి, జింక శ్రీధర్, సిరిగిరి శ్రీకాంత్, పిట్టల సతీష్, లింగంపల్లి కిరణ్, గుడిసె మనోజ్ కుమార్, వంకయాల మహేశ్వర్, తాళ్లపల్లి నాగరాజ్, బొజ్జ చంద్ర మోహన్, చర్ల రమేష్, చర్ల బాలు, ఆర్ ఎం వేణుగోపాల్, గుడిసె అరుణ్, కొల్లురి అమర్, జింక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అసంపూర్తిగా ఫుట్ పాత్ నిర్మాణం



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడలో ఫుట్ పాత్ నిర్మాణ పనులు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుంచి చెక్కపల్లి చౌరస్తా వరకు అసంపూర్తిగా ఫుట్ పాత్ నిర్మాణ పనులు ఉన్నాయి. వెంటనే సంబంధిత అధికారులు ఫుట్ పాత్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి పాదచారులకు వినియోగంలోకి తేవాలని పట్టణ ప్రజలు కొరతున్నారు. ప్రమాదాలకు గురవుతున్నారని వాపోతున్నారు.

# ప్రమాదమంచున ప్రయాణికులు...

ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ



బస్సులో లెక్కకు మించి ప్రయాణికులు ప్రమాదమంచున ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో మంగళవారం దర్శనమిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ నుంచి కోరుట్ల వెళ్తున్న ఆర్టీసీ బస్సు లెక్కకు మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదమంచున ప్రయాణిస్తుంది. ఏదైనా జరగడానికి ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరంటూ సంబంధిత అధికారులను ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఉచిత బస్సులు అధిక మొత్తంలో వినియోగించుకుంటున్నారు.

# మండలంలో ప్రారంభం అయిన సీఎం కప్ క్రీడలు

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్




తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ ఏ రవీందర్ ఎంపీడీవో, తాసిల్దారు , మండల విద్యాధికారి, మరియు మండల ఎస్ జి ఎఫ్ రెడ్డి మండల పంచాయతీ అధికారి సీ ఎమ్ కప్ క్రీడలను మంగళవారం రోజు ప్రారంభించడం జరిగింది బాలురకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ ఆటలు నిర్వహించనైనది. అందులో కోకో వాలీబాల్ ఆటలలో తిమ్మాపూర్ జట్టువిజయం సాధించింది. తేదీ11-12-24 రోజు మహిళలకు ఖో ఖో, కబడ్డీ, వాలిబాల్ ఆటలు మరియు 12 వ తేదీ రోజున అథ్లెటిక్స్ లలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించబడును అనంత రం ఎంపీడీవో మాట్లాడుతూ క్రీడలు అనేవి మానసికల్లా



సానికి మరియు శారీరక దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు తెలంగాణ ప్రభుత్వం క్రీడల పట్ల చాలా ఆసక్తిని కనబరుస్తుంది మారుమూల పల్లెల్లోని క్రీడాకారులను జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో కాకుండా ఒలంపిక్స్ లో కూడా పాల్గొనాలని మన సీఎం గారి లక్ష్యం అందుకు అనుగుణంగా క్రీడా వర్సిటీని పెద్ద ఎత్తున ప్రారం భించుకొని నైపుణ్యం కలిగిన క్రీడాకారులను మరింతగా సానబెట్టి వారిని ఉత్తమమైన క్రీడాకారులుగా తీర్చిదిద్దా లనే ప్రభుత్వ లక్ష్యం దీనిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని వారు ఉన్నత స్థాయిలో రాణించాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రోజు బాలురకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ ఆటలు నిర్వహించనైనది.


# అంధకారంలో రాజన్న ఆలయ స్వాగత తోరణం



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ శివారులోని నంది జంక్షన్ వద్ద గల రాజన్నలయ స్వాగత తోరణం చీకటిమయంతో దర్శనమిస్తోంది. సంబంధిత అధికారుల తీరుపై రాజన్న భక్తులు మండిపడుతున్నారు. కోట్ల ఆదాయం ఉన్న ఆలయానికి భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారని విమర్శలు సైతం ఉన్నాయి. వెంటనే భక్తులకు ఆహ్వానించేలా ఉన్న స్వాగత తోరణం అంధకారంలో ఉండడమేంటని ప్రశ్నలు వెలువెత్తుతున్నాయి.

# పడిపోతున్న ఉష్ణోగ్రతలు



న్యూఢిల్లీ, ప్రజాభూమి

దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలపై చలి పంజా విసురుతున్నది. ఢిల్లీ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు చలికి గజగజ వణుకుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీతోపాటు జమ్మూ కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, హర్యాణా, యూపీలో చలి తీవ్రత పెరిగింది. పలుచోట్ల దట్టమైన పొగమంచు కమ్మేసింది. మంగళవారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. జమ్మూ కశ్మీర్‌లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గరిష్టంగా 10 డిగ్రీల సెల్సియస్, కనిష్టంగా మైనస్ 2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఇక ఉత్తరప్రదేశ్‌లో కనిష్ట ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. దీంతో ప్రజలు చలి తీవ్రతకు గజగజ వణికిపోతున్నారు. చలి మంటలతో ఉపశమనం పొందుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో 19.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అహ్మదాబాద్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు 18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

# శ్రీశైలంలో స్వామివారి దర్శనవేళల్లో మార్పులు

అమరావతి, ప్రజాభూమి

శ్రీశైలం మల్లన్న భక్తులకు దేవస్థానం శుభవార్త చెప్పింది. శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దర్శన వేళల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. మామూలుగా శ్రీశైలం వెళ్లే భక్తులకు స్వామివారి స్పర్శ దర్శన భాగ్యం కల్పిస్తుంటారు. అయితే పండుగ వేళల్లో, రద్దీ ఎక్కువగా ఉన్న సమయాల్లో, వారంతరాల్లో మాత్రం స్పర్శ దర్శనానికి అనుమతి నిరాకరిస్తారు ఆలయ అధికారులు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఇలాంటి నిర్ణయాలు తీసు కుంటుంటారు. అయితే స్వామి వారి స్పర్శ దర్శనంపై ఈవో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ఎప్పుడూ కూడా స్వామి వారి స్పర్శ దర్శనం కలిగేలా నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైలంకు వచ్చిన భక్తులు స్వామి వారి స్పర్శ దర్శనం కల్పించే వెసులుబాటును కల్పించారు నూతన ఈవో. శ్రీశైలం ఆలయ దర్శన వేళల్లో మార్పులు చేస్తూ ఈఓ శ్రీనివాసరావు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం మారిన వేళలను మీడియాకు తెలియజేశారు ఈవో. ఇకపై భక్తుల రద్దీ రోజుల్లోనూ స్పర్శ దర్శనం కల్పిస్తూ నూతన ఈవో ఎం.శ్రీనివాసరావు నిర్ణయం తీసుకున్నారు. గతంలో శని, ఆది, సోమవారాలు పర్వదినాలలో భక్తుల రద్దీ దృష్ట్యా స్పర్శదర్శనాలు, అభిషేకాలు నిలివేస్తూ దేవస్థానం ప్రకటించింది. అయితే స్పర్శ దర్శనాలు కల్పించాలని తరచూ భక్తులు అధికారులకు వినతి చేస్తూ వచ్చారు. భక్తుల విజ్ఞప్తి మేరకు దేవస్థానం వైదిక కమిటీ, అధికారులతో చర్చించి స్పర్శ దర్శనానికి మాత్రమే ఈవో అవకాశం కల్పించారు. రద్దీ రోజుల్లో నాలుగు విడతలు అలంకార దర్శనం, మూడు విడతలు స్పర్శ దర్శనానికి అవకాశం కల్పిస్తున్నట్లు ఈవో ప్రకటించారు. శని, ఆది, సోమవారంతో పాటు సెలవులో కూడా స్పర్శ దర్శనానికి అవకాశం కల్పించారు. అలాగే ఈ సర్వదర్శనానికి గతంలో మాదిరిగానే టికెట్లు ఆన్‌లైన్ ద్వారానే పొందేలా దేవస్థానం అధికారులు ఏర్పాటు చేశారు. కాగా.. నిన్న శ్రీశైలం ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. సోమవారం స్వామివారికి ఎంతో ఇష్టమైన రోజు కావడంతో ఆ దేవదేవుడిని దర్శించు కునేందుకు శ్రీశైలానికి భక్తులు తరలివచ్చారు. తెల్లవారు జాము నుంచే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి ఆ శంభోశంకురుడి దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్నారు. అయితే భక్తుల రద్దీ నేపథ్యంలో స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతించారు ఆలయ అధికారులు. దీంతో స్వామి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. అలాగే క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు




హైదరాబాద్,ప్రజాభూమి

కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో కలిశారు. చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న పలు కంపెనీలపై ఆయన ఫిర్యాదు చేశారు. ఆయా కంపెనీల పేర్లు ఏమిటో కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... ఈ అక్రమ నిర్మాణానికి సంబంధించి రెండు నెలల క్రితమే తాను మాట్లాడానని వెల్లడించారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకుంటే కోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. రెండు నెలల క్రితం తాను మాట్లాడానని, ఆ తర్వాత పది రోజులకు... అనుమతులు ఇచ్చిన నిర్మాణాల జోలికి వెళ్లబోమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారని గుర్తు చేశారు.కానీ చెరువులను కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తాను ఫిర్యాదు చేసిన ఐదు కంపెనీలకు అనుమతులు ఇచ్చిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం... గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ కొత్త నాటకానికి తెరలేపిందని విమర్శించారు.అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ఈ ఐదు సంస్థలకు సంబంధించి అనుమతులిచ్చిన అధికారులు, అండగా ఉన్న ప్రభుత్వ పెద్దలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూఆక్రమణలను అరికట్టేందుకు కొత్త చట్టాన్ని తీసుకురావాల్సి ఉందన్నారు.

# కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్‌ఎం కృష్ణ కన్నుమూత

- సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు

బెంగళూరు|ప్రజాభూమి



కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్‌ఎం కృష్ణ (92) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తెల్లవారుజామున బెంగళూరులోని సదాశివనగర్‌లో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన స్వగ్రామం మద్దూరులోని సోమనహళ్లిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఎస్‌ఎం కృష్ణ మృతి నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం 3 రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. పూర్తి అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఎస్‌ఎం కృష్ణ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. 'కృష్ణ ఒక అద్భుమైన నేత. అన్ని వర్గాల ప్రజల నుంచి అభిమానాన్ని అందుకున్నారు. తన జీవితాంతం ఇతరుల కోసం పాటు పడ్డారు. కర్ణాటక సీఎంగా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి. ప్రత్యేకంగా మౌలిక సదుపాయల కల్పనపై ఆయన ఎక్కువ దృష్టి సారించారు. ఎస్‌ఎం కృష్ణలో గొప్ప పాఠకుడు, ఆలోచనాపరుడు ఉన్నారు' అని ఎక్స్ వేదికగా తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు నేతలు ఎస్‌ఎం కృష్ణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మైసూర్‌లోని మహారాజా కళాశాలలో ఎస్‌ఎం కృష్ణ పట్టభద్రుడయ్యారు. బెంగళూరులోని ప్రభుత్వ న్యాయ కళాశాలలో చదివారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో గుర్తింపు పొందారాయన. 1971- 2014 వరకు, అతను వివిధ సమయాల్లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యునిగా సేవలందించారు. డిసెంబర్ 1989 నుండి జనవరి 1993 వరకు కర్ణాటక అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పని చేశారు. ఆ తర్వాత ఎస్‌ఎం కృష్ణ 1999- 2004 వరకు కర్ణాటక 16వ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆయన హయాంలో ఐటీ ఇండస్ట్రీలో అభివృద్ధిలోకి వచ్చింది. ఆ తర్వాత 2004-2008 వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా, కేంద్ర విదేశాంగ మంత్రిగా పని చేసిన అనుభవం ఆయన సొంతం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రావడం, కర్ణాటకలో మారిన పరిస్థితుల నేపథ్యంలో 2017 మార్చిలో బీజేపీలో చేరారు. చివరిసారిగా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలో చేరినప్పుడు బహిరంగంగా ప్రచారం చేశారు. ఆ తర్వాత ఆయన క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నారు. కర్ణాటక అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అన్నీఇన్నీ కావు.

## మహిళలకు లాడ్లీ బహనా

# యోజన కింద ఏటా రూ.15 వేలు

- నేడు లబ్ధిదారుల 19వ విడుత ఖాతాల్లోకి జమ



న్యూఢిల్లీ,ప్రజాభూమి

మహిళల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రకరకాల పథకాలు ప్రవేశపెడుతూ ఉంటాయి. ఈ క్రమంలోనే నెల నెలా అకౌంట్లలో డబ్బులు జమ చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే లాడ్లీ బహనా యోజన కింద మహిళలకు ఏటా రూ.15 వేలు జమ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ లాడ్లీ బహనా యోజనలో భాగంగా 19వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రేపు లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయనున్నారు. మధ్యప్రదేశ్‌లో అధికారంలో ఉన్న మోహన్ యాదవ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం.. మహిళల కోసం లాడ్లీ బహనా యోజన పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద లబ్ధిదారులైన మహిళల ఖాతాల్లో నెలకు రూ.1250 జమ చేస్తోంది. మొత్తంగా ఒక్కో మహిళకు ఏడాదికి రూ.15 వేలు అందిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా లాడ్లీ బహనా యోజన 19వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రేపు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్.. డబ్బులు అకౌంట్లలో వేయనున్నారు. ఈ సందర్భంగా అర్హులైన మహిళలు.. తమ ఖాతాల్లో డబ్బులు పడ్డాయో లేదో తెలుసుకునేందుకు వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. డిసెంబర్ 11వ తేదీన జన్ కళ్యాణ్ పర్వ్ ప్రారంభించనున్న సీఎం మోహన్ యాదవ్.. లాడ్లీ బహనా యోజన 19వ విడత డబ్బులు విడుదల చేయనున్నారు.లాడ్లీ బహనా యోజన కింద ప్రతీ మహిళకు నెలకు రూ.1250 చొప్పున ఏడాదికి రూ.15వేలు అందనున్నాయి. ఆధార్ కార్డుతో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్‌లో నేరుగా డబ్బులు జమ చేయనున్నారు. 2023 జూన్ నుంచి మధ్యప్రదేశ్‌లో మహిళలకు ఆర్థికంగా స్వతంత్ర్యంగా తమ కాళ్ల మీద తాము నిలబడేందుకు, వారి పిల్లలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించేందుకు గానూ బీజేపీ ప్రభుత్వం ఈ లాడ్లీ బహనా యోజనను ప్రవేశపెట్టింది. లాడ్లీ బహనా యోజన కింద ప్రభుత్వం నుంచి నేరుగా సాయం పొందేందుకు లబ్ధిదారులు తప్పనిసరిగా మధ్యప్రదేశ్‌కు చెందినవారు అయి ఉండాలి. మహిళలకు పెళ్లి అయి ఉండాలి. భర్త చనిపోయిన మహిళలు, విడాకులు తీసుకున్న వారు, ఒంటరి మహిళలలు ఎవరైనా ఈ లాడ్లీ బహనా యోజనకు అప్లై చేసుకోవచ్చు. ఇక మహిళల వయసు.. 21 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు ఉండాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలు పెట్టింది.

## వేములవాడ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ 11 వ వార్డు ఇంచార్జ్ పీర్ మహ్మద్ ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని సన్మానించడం జరిగింది. మార్కెట్ కమిటీ అధ్యక్షులు రండి రాజు, వైస్ చైర్మన్ కనికర రాకేష్ డైరెక్టర్లు దైత కుమార్, వస్తాది కృష్ణ రాగిరి నాగరాజు, సాబీర్, చెరుకు శంకర్, సల్మాన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోయినేని శ్రీనివాస్, తోట రాజు, వలి, కోయినేని బాలయ్య, పోతుగంటి వెంకన్న తదితరులు ఉన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

- 2032 ఒలంపిక్స్ లో పథకమే లక్ష్యంగా క్రీడాకారులను తయారు చేయడమే సీఎం కప్ ఉద్దేశం
- క్రీడల ప్రోత్సాహానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి
- విద్యకు, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం చొప్పదండి నియోజకవర్గంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సంపూర్ణ సహకారం అందజేస్తాం
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:

క్రీడలతో మానసికోలాసం ఉంటుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం క్రీడాకారులకు తెలిపారు. గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. క్రీడాకారుల ఉద్దేశం ఎమ్మెల్యే మాట్లాడుతాను తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందని,గ్రామస్థాయి నుండి ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సీఎం కప్ పేరుతో క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తోంది.2032 లో జరిగే ఒలంపిక్స్ లో పథకమే లక్ష్యంగా క్రీడాకారులను తయారు



చేయడానికి సీఎం కప్ ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి త్వరలోనే రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని,రాష్ట్ర ప్రభుత్వం విద్య, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులను, క్రీడాకారులను వచ్చేస్తుందన్నారు.విడతల వారీగా రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.చొప్పదండి నియోజకవర్గం లో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సంపూర్ణ సహాయ సహకారాలను అందజేస్తామని ఎమ్మెల్యే అన్నారు.విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడలను భాగంగా చేసుకోవాలి.విద్యార్థులు సీఎం కప్పును సద్వినియోగం చేసుకొని రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడాకారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జెడ్పిసిఓ శ్రీనివాస్, ఎంపీడీవో రాము, ఎంపీఓ జనార్దన్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ వినయ్ కుమార్, ఎస్సై నరేందర్ రెడ్డి, కురిక్యల సింగిల్ విండో చైర్మన్ తిరుమలరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీలు పడితేపెల్లి కిషన్, సత్తు కనకయ్య మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్, వివిధ స్కూల్లో పీఈటీలు, పీడీలు వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# మీ పనైపోయింది బిడ్డా ..

- అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నేతలు కళలు కంటున్నారు
- బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార విపక్షాల మధ్య మాటల యుద్ధం



హైదరాబాద్,ప్రజాభూమి

తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం కంటిన్యూ అవుతోంది. బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. మీరు అధికారంలోకి వస్తామని కళలు కంటున్నారని, మీ పనైపోయింది బిడ్డా తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. రాజకీయం కోసం బీఆర్ఎస్ దిగజారి మాట్లాడుతోందని ఆరోపించారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్యంగా కవిత, కేటీఆర్ మరింత దిగజారి మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. చట్టసభల ద్వారా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, విగ్రహం టచ్ చేసి చూడండంటూ కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుకు ఛాలెంజ్ విసిరారు. తెలంగాణ తల్లి విగ్రహం ఇప్పుడు తెలంగాణ ప్రజల సొంతమన్నారు. తెలంగాణ తల్లి ఆవిష్కరణ జరిగి ప్రజలు సంతోషంగా ఉన్నారని, తెలంగాణ తల్లికి మట్టి గాజులే ఉంటాయి, ఆభరణాలు ఉండవన్నారు. కవిత మాటలు మరోలా ఉన్నాయన్నారు. అందుకే తెలంగాణ తల్లిలో బీదరికం కనిపిస్తోందన్నారు.కేసీఆర్ ఆనాడు ఏర్పాటు చేసిన విగ్రహం కేవలం శ్రామికవర్గానికి సంబంధం లేకుండా ఉందంటూ అభ్యంతరాలు వచ్చాయన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో కేసీఆర్ అధికారికంగా జీవోలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్లలో అసెంబ్లీ అంటే ఫామ్‌హౌజ్, సెక్రటేరియేట్ అంటే ప్రగతి భవన్‌గా భావించిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణ తల్లి విగ్రహాన్ని గాంధీభవన్ తరలిస్తామని నేతలు చెప్పడంపై మండిపడ్డారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

# వేస్ట్‌తో విద్యుత్ ఉత్పత్తి

- ప్లాంట్‌ను పరిశీలించిన మంత్రి నారాయణ

అమరావతి, ప్రజాభూమి

వైసీపీ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌లను వదిలేసిందని మంత్రి నారాయణ అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 2014 నుంచి 2019 మధ్య చాలా స్టడీ చేసిన తర్వాత వేస్ట్‌తో విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను ఏర్పాటు చేయా లని నిర్ణయించామని చెప్పారు. ఏడు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్ నుంచి చెత్తను ఈ ప్లాంట్‌కు తరలిస్తు న్నారని తెలిపారు. మంగళవారం జీఎంసీ పరిధిలోని జిందాల్ ప్రాజెక్టును మంత్రి నారా యణ పరిశీలించారు. మంత్రి నారాయణతో పాటు ప్రాజెక్టును ఎమ్మెల్యే ప్రత్తి పాటి పుల్లారావు , స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాబి పరిశీలించారు. మంత్రి నారాయణకు జిందాల్ పవర్ ప్లాంట్ పనులను అధికారులు వివరించారు. ప్లాంట్ నిర్వ హణ, ఇతర వివరాలు అడిగి మంత్రి నారాయణ తెలుసు కున్నారు. 6890 మెట్రిక్ టన్నుల చెత్తలో 2500 టన్నుల చెత్తను రెండు ప్లాంట్స్ ద్వారా విద్యుత్‌గా మారుస్తున్నారని



తెలిపారు. కాకినాడ, నెల్లూరులో త్వరలో ప్లాంట్‌లు ఏర్పా టు చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం ఒక్క ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయలేదని చెప్పారు. చెత్త పన్ను వేయ డం తప్ప చెత్తను ఎలా ఉపయోగించు కోవా లలో వైసీపీ ప్రభుత్వానికి తెలియదని అన్నారు. చెత్త పన్ను తీసేశాం.. చట్ట సవరణ చేసి మరీ చెత్త పన్ను తొలగించామని చెప్పారు. అమృత్ పథకానికి వైసీపీ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో పథకం కింద ఇచ్చే నిధులు ఉపయోగించలేకపోయామని అన్నారు. టన్ను చెత్తను ట్రీట్ చేయాలంటే రూ.500 నుంచి రూ.750లు ఖర్చవుతుందని.. ఆ ఖర్చు తగ్గించాలంటే చెత్త తరలించడమే మార్గమని మంత్రి నారాయణ అన్నారు.

## యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూకి

# 90 మందికిపైగా అర్హత!

- సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు

న్యూఢిల్లీ,ప్రజాభూమి

యూపీఎస్సీ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షల ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20, 21, 22, 28, 29 తేదీల్లో మెయిన్ పరీక్షలు జరిగాయి. ఈ ఫలితాలను డిసెంబర్ 9న సాయంత్రం యూపీఎస్సీ విడుదల చేసింది. పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)కు అర్హత సాధించిన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో కూడిన జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాదికి మొత్తం 1056 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు యూపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి జులై 1న ఫలితాలు వెల్లడించారు. ఆ తర్వాత సెప్టెంబర్‌లో మెయిన్స్ నిర్వహించగా తాజాగా ఫలితాలు వెల్లడించారు. యూపీఎస్సీ పరీక్షలు మొత్తం మూడు దశల్లో జరుగుతాయి. ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తవగా త్వరలోనే ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూలో సత్తా చాటిన అభ్యర్థులను ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్, ఇతర కేంద్ర (గ్రూప్ ఏ, గ్రూప్ బి) సర్వీసులకు ఎంపిక చేస్తారు. అయితే మెయిన్స్‌లో క్వాలిఫై అయిన వారిని మాత్రమే ఇంటర్వ్యూకి అనుమతిస్తారు.

ప్రజాభూమి

# మోహన్‌బాబు నివాసంలో మంచు మనోజ్‌పై దాడి

- జల్‌పల్లిలో మరోసారి ఉద్రిక్తత
- మనోజ్‌ను అడ్డుకున్న భద్రతాసిబ్బంది
- గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లినమనోజ్
- మంచు ఫ్యామిలీలో తారాస్థాయికి చేరిన వివాదాలు
- ప్రాణహాని ఉందని అదనపు డీజీపీకి మనోజ్ దంపతులు ఫిర్యాదు



హైదరాబాద్,ప్రజాభూమి

మంచు ఫ్యామిలీలో ఉద్రిక్తతలు మరింత వేడెక్కాయి. ఉదయం నుంచి మంచు మోహన్ బాబు, ఆయన చిన్న కుమారుడు మంచు మనోజ్ మధ్య జరిగిన చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదు. దీంతో సాయంత్రం భార్యతో కలిసి అడిషనల్ డీజీపీని కలిసిన మనోజ్ కాసేపటి క్రితం తిరిగి జల్?పల్లి చేరుకున్నాడు. లోనికి వెళ్లిన మంచు మనోజ్‌పై దాడి జరిగినట్లు తెలుస్తోంది. చిరిగిన చొక్కాతో మంచు మనోజ్ బయటకు రావడం కనిపించింది. ముందుగా మనోజ్ దంపతులను అక్కడున్న భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. గేట్లు తీయాలంటూ సెక్యూరిటీ సిబ్బందిపై మనోజ్ మండిపడ్డారు. తమ కుమార్తె లోపల ఉందని లోనికి వెళ్లాలని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎంత సేపటికి గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లాడు. కాసేపటి తరువాత మంచు మనోజ్ చిరిగిన చొక్కాతో బయటకు రావడం కనిపించింది. ఈ సమయంలో లోనికి వచ్చిన మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు ఆగ్రహంతో ఊగిపోయారు. వారిపై చేయిచేసుకున్నారు. బౌన్సర్ల దాడిలో ఓ కెమెరామెన్ కిందపడిపోయారు. మీడియా ప్రతినిధులను బయటకు నెట్టి బౌన్సర్లు గేటుకు తాళం వేశారు. మరోవైపు మంచు కుటుంబంలోని వివాదాలు పరస్పర ఫిర్యాదులతో రచ్చకెక్కాయి. మోహన్‌బాబు ఫిర్యాదు మేరకు హైదరాబాద్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మనోజ్?పై కేసు నమోదైంది. ఇవాళ పెద్దమనుషుల సమక్షంలో జరిగిన మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఇది ఆస్తికోసం కాకుండా ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటమని మనోజ్ తెలిపారు. తన భార్య మౌనికతో కలిసి అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిశారు. న్యాయం కోసం స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రాణహాని ఉందని, భద్రత కల్పించాలని వారు అదనపు డీజీపీకి విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా జల్‌పల్లిలోని మంచు మోహన్ బాబు ఇంటి వద్ద ఉదయం నుంచి హైడ్రామా నెలకొంది. న్యాయం చేయాలంటూ మనోజ్ అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిసే వరకు పరిస్థితులు దారితీశాయి. ఇంట్లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు తనపై దాడికి యత్నించారని మనోజ్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుమారుడు మనోజ్?తో పాటు ఆయన భార్య మౌనికతో తనకు హాని ఉందని రాచకొండ కమిషనర్‌తో పాటు పహాడీషరీఫ్ పీఎస్‌లో మోహన్ బాబు సైతం ఫిర్యాదు చేశారు. ఇరువురి ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే నిన్న పెద్ద మనుషుల సమక్షంలో మోహన్ బాబుకు, మనోజ్?కు మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరువురు స్టేషన్లో పరస్పరం ఫిర్యాదులు చేశారు. తాజాగా ఇవాళ విదేశాల నుంచి తిరిగి వచ్చిన పెద్ద కుమారుడు విష్ణుకు మోహన్ బాబు ఎయిర్?పోర్ట్?లో స్వాగతం పలికి ఇంటికి తీసుకొచ్చారు. అనంతరం సన్నిహితుల సమక్షంలో మోహన్ బాబు, విష్ణు, మనోజ్ సమస్య పరిష్కారానికి చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే కాసేపటికి ఉన్నపళంగా చర్చల మధ్యలోంచే భార్య మౌనికతో పాటు బౌన్సర్లను తీసుకొని మనోజ్ బయటకు వచ్చారు. చర్చల సమయంలో తన భార్యతో పాటు తన బౌన్సర్లను బయటకు పంపే ప్రయత్నం చేశారని మనోజ్ మీడియాకు తెలిపారు. పోలీసులు సైతం తనకు రక్షణ కల్పిస్తామని నమ్మబలికి తన బౌన్సర్లనే బెదిరించారని మనోజ్ వివరించారు. పోలీసుల ఏకపక్ష ధోరణిని ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ వివాదంలో తన భార్యతో పాటు 7 నెలల కుమార్తెను లాగడం అమానుషం అంటూ మనోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మోహన్ బాబు నివాసం వద్ద నుంచి మనోజ్ వెళ్లిపోయిన తర్వాత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మనోజ్ బౌన్సర్లకు, విష్ణు బౌన్సర్లకు మధ్య వివాదం తలెత్తి ఘర్షణకు దారితీసింది. జోక్యం చేసుకున్న విష్ణు ఇరువర్గాల బౌన్సర్లకు సర్దిచెప్పి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. మనోజ్ తరఫు బౌన్సర్లను విష్ణు గేటు బయటకు పంపించారు. అనంతరం ఆయన తరఫు బౌన్సర్లను మందలించారు. ఈ క్రమంలో మనోజ్ తరఫు బౌన్సర్లను కూడా భూమా మౌనిక మందలించారు. ఘర్షణ వాతావరణం తలెత్తేలా ప్రవర్తించొద్దని సూచించారు. అనంతరం బౌన్సర్లంతా గేటులోపలికి వెళ్లారు. ఇదిలా ఉండగా మోహన్‌బాబు నివాసానికి ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి, సీఐ గురువారెడ్డి చేరుకున్నారు. మోహన్ బాబు వాంగ్మూలం నమోదు చేసుకుని వెళ్లిపోయారు. అనంతంర ఓ న్యాయవాది మోహన్‌బాబు ఇంట్లోకి వెళ్లారు. తదుపరి తీసుకోవాల్సిన చర్యల గురించి, చట్టప్రకారం ముందుకెళ్లాల్సిన తీరు గురించి మోహన్‌బాబు న్యాయవాదితో చర్చించినట్లు సమాచారం. మరోవైపు ఏ కుటుంబంలోనైన గొడవలు సర్వసాధారణమని ఎంతో మంది కుటుంబాల్లో వివాదాలను పరిష్కరించి కలిపానని మోహన్ బాబు తెలిపారు. తమ కుటుంబంలో తలెత్తిన వివాదాన్ని కూడా సామరస్యంగా పరిష్కరించుకుంటామని వెల్లడించారు. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగావున్నాయి. ఆత్మ గౌరవం కోసం చేస్తున్న పోరాటంలో తనకు న్యాయం జరిగే వరకూ ఎక్కడివరకైనా వెళ్తానని మనోజ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే భార్య మౌనికతో వెళ్లి డీజీపీ జితేందర్?ను కలిశారు. పోలీసుల తీరుతో పాటు తనకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించారు. ఇక ఈ ఘటనలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రారంభమైన శ్రీ గీతా జయంతి ఉత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గీతా జయంతి మహొత్సవాలు ప్రారంభమయ్యాయి. గీత జయంతి ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మూడు రోజులు ఉ.7:30 నిమిషాల నుంచి స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అర్చనలు గీత హెూమం, గీత ప్రవచనం నాగిరెడ్డి మండపంలో నిర్వహించబడునని అలాగే అనుబంధ ఆలయాల్లో అర్చనలు నిర్వహిస్తామన్నారు.

## స్వార్థ రాజకీయాల కోసం విగ్రహాలు మార్చడం బాధాకరం

- కేసీఆర్ పోరాటాన్ని రూపుమాపేలా సీఎం రేవంత్ ప్రయత్నాలు
- రానున్న రోజుల్లో రేవంత్‌కు గుణపాఠం తప్పదు : కవిత



హైదరాబాద్, ప్రజాభూమి

స్వార్థ రాజకీయాల కోసం తెలంగాణ ఉద్యమసమయం నుంచి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం ఎంతో బాధాకరమని, దీనిని తెలంగాణ ప్రజలు హర్షించరని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్ చేసిన ఉద్యమాన్ని పూర్తిగా మర్చిపోవటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ కేసీఆర్ తెలంగాణ ప్రజల్లో గుండెల్లో ఎప్పటికీ ఉంటాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం మార్పునకు నిరసనగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే తమ తల్లి అని, హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు భయపడేవారు ఎవరూలేరన్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యమకారులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. జొన్నలు, మక్కలు ఇతర రాష్ట్రాల్లో కూడా పండుతాయి. పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది. తెలంగాణ తల్లి చేతి నుంచి బతుకమ్మను తొలగించారు. తెలంగాణ ప్రత్యేకతే బతుకమ్మ. మహిళలకేమో విగ్రహాలు.. మగవాళ్లకేమో వరాలా అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లిని మార్చి కాంగ్రెస్ తల్లిని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. 9 మంది తెలంగాణ కవులు, కళాకారులకు స్థలాలు, డబ్బులిస్తామన్నరు. గుర్తింపునకు మల్లు స్వరాజ్యం, విమలక్క, సంధ్య పనికిరారా అని ప్రశ్నించారు. గ్రాండ్‌గా ఉండే తల్లిని తీసేసి.. బీద తల్లిని పెట్టినమని రేవంత్ గొప్పలు చెప్తుండు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అన్ని ప్రశ్నించారు. మీ నోటి నుంచి ఎరుకల నాంచారమ్మ, బీడీ కార్మికుల మహిళల పేరు రాలేదన్నారు. ఉద్యమ కాలంలో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లిని మార్చారని విమర్శించారు. విగ్రహం పెట్టామని చెప్పి సామన్య మహిళలకు ఇచ్చిన హామీలు ఎగ్గొడతారా అని నిలదీశారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే మా తల్లి.. హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు ఎవరూ భయపడరని తెలిపారు.

## అన్నయ్యకు సంక్రాంతి కానుక



అమరావతి,ప్రజాభూమి

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఊహించని ట్విస్ట్ ఇచ్చారు! తన అన్న నాగబాబును కూటమి తరఫున రాజ్యసభ ఎంపీగా హస్తినకు పంపుతారని అందరూ ఊహిస్తూ ఉండగా, ఆయనను ఏపీ కేబినెట్ మంత్రిని చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన జనసేన ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. కె. నాగ బాబును రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే వెల్లడించా రు. ఆయనను మొదట మంత్రివర్గంలోకి తీసుకుని ఆ తర్వాత ఎమ్మెల్సీని చేస్తారా, లేక ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత క్యాబినెట్‌లోకి తీసుకుంటారా అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రి వర్గంలో ఒక స్థానం ఖాళీగా ఉంది. దాన్ని నాగబాబుతో భర్తీ చేస్తారు. రాష్ట్రం నుంచి ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు అధికార కూటమి అభ్యర్థులు ఖరారయ్యారు. తెదేపా నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్‌బాబు, భాజపా నుంచి ఆర్.కృష్ణయ్యలను రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపిక చేసినట్టు చంద్రబాబు ప్రకటించారు. ఇక, వారి ఎన్నిక లాంఛనమే. కేవలం ఒక రాజ్యసభ సభ్యుడిని ప్రతిపాదించేందుకు అవసరమైన సంఖ్యలో మాత్రమే ఎమ్మెల్యేలున్న వైకాపా ఈ ఎన్నికలకు దూరంగా ఉంది. వైకాపా నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ తమ పదవులకు రాజీనామా చేయడంతో.. ఈ మూడు స్థానాలకు ఇప్పుడు ఎన్నిక జరుగుతోంది. ఆర్.కృష్ణయ్య భాజపాలో, బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ తెదేపాలో చేరారు. వారిలో మళ్లీ ఇద్దరికి రాజ్యసభకు వెళ్లే అవకాశం దక్కింది.

## ఉపాధ్యాయుల ఫొటోలు అందరికీ కనిపించేలా బడుల్లో ప్రదర్శించాలి

- విద్యాసంస్థలకు రాష్ట్ర సర్కార్ కీలక ప్రకటన జారీ

హైదరాబాద్, ప్రజాభూమి



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్, తెలంగాణ గురుకుల విద్యాసంస్థలకు రాష్ట్ర సర్కార్ కీలక ప్రకటన జారీ చేసింది. ఆయా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఫొటోలను అందరికీ కనిపించే విధంగా బడుల్లో ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే కొన్ని పాఠశాలల్లో ప్రభుత్వం నియమించిన టీచర్ల స్థానంలో ఇతర ప్రైవేట్ వ్యక్తులు పనిచేస్తున్నారని విద్యాశాఖకు ఫిర్యాదులు అందాయని. ఇలా ఒకరికి బదులు మరొకరు పనిచేస్తున్నట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులు తమ ఫొటోలను ఆయా పాఠశా లల్లో ప్రదర్శించాలని కేంద్ర విద్యాశాఖ పలు మార్లు ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కూడా పాఠశాలల్లో టీచర్ల ఫొటోలు ప్రదర్శిం చాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఖమ్మం జిల్లాలోని కొన్ని మారుమూల ప్రాంతాల్లో కొందరు సీనియర్ టీచర్లు ఆయా గ్రామాలకు చెందిన యువతీ యువకులకు రూ.10 వేల వరకు ఇచ్చి, వారిని బోధకులుగా నియమించినట్లు తమ దృష్టికి వచ్చిందని.. ఇదే తరహాలో హైదరాబాద్‌తో పాటు మరికొన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులకు ఇతర డ్యూటీ (ఓడీ) సౌకర్యం లేకున్నా పాఠశాలలకు నెలల తరబడి హాజరు కావడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్ పాత బస్తీ ప్రాంతంలో ఇదే మాదిరి ప్రైవేట్ వ్యక్తులు టీచర్లుగా పనిచేస్తున్నట్లు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ విధమైన తప్పిదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, తప్పనిసరిగా అన్ని పాఠశాలలు తమ ప్రాంగణాల్లో అక్కడ పనిచేసే టీచర్ల ఫొటోలను ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ అదేశించింది. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ఎమ్మెస్సీ యోగా ప్రవేశాల గడువును పెంపొందిస్తూ ప్రకటన జారీ అయ్యింది. ఎమ్మోస్సీ యోగా మొదటి ఏడాది, డిప్లొమా ఇన్ యోగాలో చేరేందుకు డిసెంబరు 16 వరకు గడువు పెంచినట్లు వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జాన్సన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ రెండో ఏడాదిలో చేరేందుకు పీజీ డిప్లొమా పూర్తి చేయాలన్నారు. ఇతర వివరాలను ఏఎన్‌యూ అధికారిక వెబ్‌సైట్ లో ఉంచామని జాన్సన్ వెల్లడించారు.

## 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి?

- పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానం ఏమిటి?
- సరైన కౌంటర్ దాఖలు చేయండి
- తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశం
- తదుపరి విచారణను జనవరి 27కు వాయిదా

హైదరాబాద్,ప్రజాభూమి

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో 5010 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 46ను సవాలు చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. ప్రతివాది అయిన తెలంగాణ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన 46 జీవోను సవాలు చేస్తూ.. కొందరు అభ్యర్థులు మొదట హైకోర్టును ఆశ్రయించగా.. వారి వాదనలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు ఆగస్టు 28వ తేదీన ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. దీంతో.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తున్న మాటూరి శ్రీకాంత్ సహా.. 74 మంది అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై.. జస్టిస్ అభయ్ ఎస్ ఓక, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే.. ప్రతివాదులైన తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 46 జీవోపై తమ వైఖరి, పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో.. బాధితుల తరఫు న్యాయవాది ఆధిత్య సోంఢీ.. కేసు పరిష్కారమయ్యే వరకు ఖాళీగా ఉన్న 900 పోస్టుల భర్తీని నిలిపేయాలని వాధించారు. స్పందించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ వరకు వేచిచూడాలని స్పష్టం చేసింది. బాధితుల పక్షాన విచారణకు బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా హాజరయ్యారు. అయితే.. పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం జోవో నెంబర్ 46ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేయగా.. దాన్ని డిమాండ్ చేస్తూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు నిరసనకు దిగిన విషయం తెలిసిందే.

## సిద్దిపేటలో తిరుమల శ్రీవారి ఆలయం నిర్మించండి

హైదరాబాద్,ప్రజాభూమి



తెలుగు ప్రజలంతా కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం.. త్వరలోనే సిద్దిపేటలో కొలువు దీరనుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. మంగళవారం (డిసెంబర్ 09న) తిరుపతి వెళ్లిన హరీశ్ రావు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిని కలిశారు. సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయ నిర్మాణం చేపట్టాలని కోరారు. వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం కోమటి చెరువు ప్రాంతంలో ఇప్పటికే.. 5 ఎకరాల 10 గుంటల స్థలాన్ని మంజూరు చేశామని టీటీడీ ఛైర్మన్‌తో హరీశ్‌రావు తెలిపారు. గతంలోనే టీటీడీకి చెందిన ఇంజనీరింగ్ అధికారులు కోమటి చెరువు ప్రాంతంలో పర్యటించి ఆలయ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారని బీఆర్ నాయుడికి తెలిపారు. అందులు అనుగుణంగానే ఆలయ నిర్మాణ నమునా, డిజైన్లను కూడా రూపొందించారని వివరించారు. తిరుపతి వెంకటేశ్వర స్వామిని తెలుగు ప్రజలంతా ఎంతో ఇష్టంగా కొలుస్తారని.. ఇలవేల్పుగా భావిస్తారని తెలిపారు. అలాంటి శ్రీవారి ఆలయం సిద్దిపేటలో నిర్మించడం గొప్ప అదృష్టమని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. వచ్చే టీటీడీ బోర్డు మీటింగ్‌లో సిద్దిపేటలో వెంకటేశ్వర దేవాలయ నిర్మాణానికి ఆమోదం తెలిపేలా చొరవ తీసుకోవాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. కాగా.. ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా బీఆర్ నాయుడినే రావాల్సిందిగా హరీష్ రావు కోరారు. అందుకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. వెంటనే చీఫ్ ఇంజనీర్ అధికారి, సంబంధిత అధికారులను పిలిచి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో.. సిద్దిపేటలో త్వరలోనే.. తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడు కొలువుదీరనున్నాడన్న మాట.కాగా.. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో.. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో తిరుమలేశుని దేవాలయాలు నిర్మించటమే కాకుండా పాడుబడిపోతున్న ప్రముఖ పుణ్యక్షేత్రాలను పునరుద్ధరించే బృహత్కార్యాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే.. సిద్దిపేటలో కూడా టీటీడీ ఆలయాన్ని నిర్మించేందుకు గతంలోనే ప్రతిపాదన చేశారు. అందుకు కావాల్సిన స్థలాన్ని కూడా కేటాయించటం.. దాన్ని టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించటం, డిజైన్లు కూడా ఫైనల్ చేయటం జరిగిపోయాయి. అయితే.. తెలంగాణ, ఏపీల్లో ప్రభుత్వాలు మారటం, టీటీడీ బోర్డు కూడా మారిపోవటంతో.. ఈ నిర్మాణ పనులు పట్టాలెక్కలేదు. దీంతో.. హరీష్ రావే మరోసారి టీటీడీ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లటం గమనార్హం.

# ఏపీ హైకోర్టులో సజ్జలకు ఊరట

- ముందస్తు బెయిల్ కోరుతూ ఏపీ హైకోర్టును ఆశ్రయించిన సజ్జల
- సజ్జలపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దన్న ఉన్నత న్యాయస్థానం
- గతంలో ఇచ్చిన ఆదేశాలు పొడిగింపు



అమరావతి,ప్రజాభూమి

టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ అగ్రనేత సజ్జల రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. సజ్జల రామకృష్ణారెడ్డిపై మరో రెండు వారాల పాటు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఈ కేసులో సజ్జల ముందస్తు బెయిల్ కోరుతూ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమను వేధిస్తున్నారని సజ్జల ఆరోపించారు. ముఖ్యంగా, తనపై 41ఏ నోటీసులకు అవకాశం లేని సెక్షన్లతో కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని వివరించారు. అందుకే తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని సజ్జల కోర్టును కోరారు. ఈ పిటిషన్ పై ఉన్నత న్యాయస్థానం నేడు విచారణ చేపట్టింది. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు... గతంలో ఇచ్చిన ఆదేశాలను మరో రెండు వారాలు పొడిగించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# రాంగోపాల్‌వర్మకు ఏపీ హైకోర్టులో ఊరట

- షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు
- దర్యాప్తుకు సహకరించాలని ఆదేశం



అమరావతి,ప్రజాభూమి

రాంగోపాల్‌వర్మకు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కాగా దర్యాప్తునకు సహకరించాలని, పోలీసులు కోరినప్పుడు విచారణకు హాజరుకావాలని రాంగోపాల్‌వర్మను ఆదేశించింది. సోషల్ మీడియాలో చంద్రబాబు, పవన్, లోకేశ్?పై అసభ్యకర పోస్టులపై కేసుకు సంబంధించిన పిటిషన్?పై ఏపీ హైకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. ఈ మేరకు వర్మకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

# నేను పార్టీలు మారడం లేదు..

- పార్టీలే నా వద్దకు వస్తున్నాయి : ఆర్ కృష్ణయ్య



అమరావతి,ప్రజాభూమి

బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ పార్టీ తరుపున ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్. కృష్ణయ్య పోటీ చేస్తున్నారు. నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆర్. కృష్ణయ్య.. బీసీ రిజర్వేషన్లపై చట్టసభల్లో పోరాటం చేస్తానన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీతోనే సాధ్యమన్నారు. బీసీల కోసం తాను చేస్తున్న సేవలను గుర్తించి బీజేపీ ఈ అవకాశం ఇచ్చిందన్నారు. మరోవైపు తాను పార్టీలు మారడం లేదన్న ఆర్. కృష్ణయ్య పార్టీలే తన వద్దకు వస్తున్నాయని అన్నారు. టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఆర్. కృష్ణయ్య.. ఆ తర్వాతి కాలంలో వైసీపీలో చేరారు. వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అయితే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన కృష్ణయ్య.. ఇప్పుడు అదే స్థానానికి బీజేపీ నుంచి పోటీ చేస్తున్నారు.

# పెద్దల సభకు వెళుతున్న సబ్ ఇంజినీర్

హైదరాబాద్,ప్రజాభూమి

రాజ్యసభకు వెళుతున్న సానా సతీష్ బాబు కాకినాడలో దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. విద్యుత్‌శాఖలో సబ్ ఇంజినీరుగా పనిచేశారు. దాదాపు పదేళ్లపాటు ఉద్యోగం చేశారు. ఆ తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి హైదరాబాద్ చేరుకున్నారు. మొదట నిర్మాణ రంగంలో ప్రవేశించిన ఆయన..ఆ తర్వాత పలు కంపెనీలు ప్రారంభించి వ్యాపారవేత్తగా ఎదిగారు. తన పేరు మీద ఒక ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2024 ఎన్నికల్లో తెదేపా తరఫున కాకినాడ లోక్‌సభ టికెట్ ఆశించారు. ఇటీవలే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

# రాష్ట్ర విభజనను పార్లమెంట్‌లో తలుపులు మూసేసి చేశారు

- ఏపీకి జరిగిన అన్యాయంపై తాను పదేళ్లుగా పోరాడుతూనే ఉన్నా
- ఎన్డీఏలో కీలకంగా ఉన్నందున పవన్ ఆ బాధ్యత తీసుకోవాలి
- రాష్ట్రం నుంచి కూడా అఫిడవిట్ దాఖలు చేయాలి
- పవన్ కళ్యాణ్‌కు రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి లేఖ



అమరావతి,ప్రజాభూమి

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ బహిరంగ లేఖ రాశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను పార్లమెంట్‌లో తలుపులు మూసేసి చేశారన్న ఉండవల్లి అరుణ్ కుమార్.. ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై తాను పదేళ్లుగా పోరాడుతూనే ఉన్నానని చెప్పారు. ఈ విషయమై సుప్రీంకోర్టులో తాను పిటిషన్ వేస్తే.. కేంద్రం ఇన్నేళ్లయినా కౌంటర్ దాఖలు చేయలేదని చెప్పారు. అలాగే ఎన్డీఏ ప్రభుత్వంలో కీలకంగా ఉన్నందున పవన్ కళ్యాణ్ ఆ బాధ్యత తీసుకోవాలని.. రాష్ట్రం నుంచి కూడా అఫిడవిట్ దాఖలు చేయాలని ఉండవల్లి సూచించారు. ఈ విషయంలో తాను సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ పదేళ్లుగా నడుస్తూనే ఉందన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ కనీసం కౌంటర్ దాఖలు చేయలేదన్నారు. అలాగే కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ. 74542 కోట్లు బకాయిలు రావాలని ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ తేల్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ తర్వాత 2018లో అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు కలిసి ఈ విషయమై చర్చించానని.. దీనిపై లోక్ సభలో చర్చించేందుకు నోటీసు ఇవ్వాలని, సుప్రీంకోర్టులో రాష్ట్రం తరుపున అఫిడవిట్ దాఖలు చేయాలని చంద్రబాబు నిర్ణయించారని చెప్పారు. కానీ అవి ఇప్పటికీ అమలు కాలేదని ఉండవల్లి విమర్శించారు. 2019లో విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో మనకు జరిగిన అన్యాయంపై పార్లమెంటులో చర్చించాలని, సుప్రీంకోర్టులో ప్రస్తావించాలని తీర్మానించామని.. కానీ నాటి ఎన్నికల్లో వైసీపీ గెలిచిందని ఉండవల్లి అరుణ్ కుమార్ లేఖలో పేర్కొన్నారు. ఏపీకి జరిగిన అన్యాయంపై సుప్రీంకోర్టులో రాష్ట్రం తరుపున అఫిడవిట్ దాఖలు చేయాలని.. ఆ తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా తాను లేఖ రాశానని కానీ తనకు ఎలాంటి సమాధానం రాలేదని ఉండవల్లి పేర్కొన్నారు. అయితే 2022లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున కోర్టుకు హాజరైన సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వి .. తాను వేసిన పిటిషన్‌పై విచారణను మూసివేయాలని కోరినట్లు ఉండవల్లి గుర్తుచేశారు. 2014 ఫిబ్రవరిలో పార్లమెంటులో జరిగిన ఘటనలపై, ఏపీకి జరిగిన అన్యాయంపై టీడీపీ, వైసీపీ సభ్యులు చర్చకు నోటీసులు ఇవ్వడం లేదన్న ఉండవల్లి.. ఎక్కడైతే మన నోరు నొక్కి సభా నిబంధనలను తుంగలో తొక్కి భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించారో... అక్కడే మనకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటాలని కోరారు. ప్రస్తుతం టీడీపీ, జనసేన పార్టీలు ఎన్డీయే కూటమిలో ఉండటంతో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ఇదే సరైన సమయమని ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని, పార్లమెంటు ఉభయ సభల్లోనూ విభజన జరిగిన తీరు, ఏపీకి జరిగిన అన్యాయంపై చర్చకు నోటీసు లిప్పించాలనీ, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర విభజన అంశాన్ని ఒక కొలిక్కి తీసుకురావాలని ఉండవల్లి అరుణ్ కుమార్ పవన్ కళ్యాణ్‌ను కోరారు.

# ఏపీకి త్వరలో కొత్త డీజీపీ..!

- ఈనెల చివరి నాటికి ముగియనున్న ద్వారకా తిరుమల రావు సర్వీస్
- మళ్లీ హరీష్ గుప్తాకే డీజీపీగా అవకాశాలు



అమరావతి,ప్రజాభూమి

కొత్త ఏడాదిలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త డీజీపీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత డీజీపీ ద్వారకా తిరుమల రావు ఈ ఏడాది చివరిలో రిటైర్ కానున్నారు. ఆయన పదవి కాలం పొడిగించే అవకాశం లేదని తెలుస్తోంది. ఇప్పటి వరకూ చీఫ్ సెక్రటరీ పదవీ కాలం పొడిగించేవారు కానీ డీజీపీ పదవి కాలాన్ని పొడిగించిన సందర్భాలు మాత్రం లేవు. ఈ క్రమంలో ప్రస్తుత డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవి కాలం పొడిగింపునకు సీఎం చంద్రబాబు ప్రయత్నం చేస్తారా మరొకరికి ఛాన్స్ ఇస్తారా? అన్నది త్వరలో తెలియనుంది. ఇప్పటికే ఆయన రిటైర్మెంట్ డేట్ పై సీఎఫ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న ఐపీఎస్ అధికారుల్లో అత్యంత సీనియర్ ద్వారకా తిరుమలరావు. ఎన్నికల సంఘం ఎన్నికల సమయంలో రాజేంద్రనాథ్ రెడ్డిని డీజీపీగా తప్పించింది. నిజానికి ఆయన సీనియార్టీలో టాప్ టెన్ లో లేరు. కానీ నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, మనోజ్ అనుకుని ఆయనను అందలం ఎక్కించారు. ఎన్నికల సమయంలో ఈసీ ఆయనను తప్పించి సీనియర్టీలో మొదటిస్థానంలో ఉన్న ద్వారకా తిరుమలరావును కూడా కాదని హరీష్ కుమార్ గుప్తాకు ఛాన్స్ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన తరవాత కొన్నాళ్లు గుప్తానే డీజీపీగా ఉన్నారు. కానీ తర్వాత ద్వారకా తిరుమలరావుకు ఛాన్స్ ఇచ్చారు. చంద్రబాబు డీజీపీ విషయంలో నిబంధనల ప్రకారం వెళ్తారని, సీనియార్టీకి గౌరవం ఇస్తారని, అదేసమయంలో సమర్ధత కూడా చూస్తారని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. సీనియార్టీ ఉన్నా అంచనాలకు అనుగుణంగా పని చేస్తారని అనుకోకపోతే పదవి ఇవ్వరని కూడా అనుకుంటున్నారు. అందువల్లనే ద్వారకా తిరుమలరావు తర్వాత మళ్లీ హరీష్ గుప్తాకే డీజీపీగా ఛాన్స్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఎవరు డీజీపీగా ఉన్నా వైసీపీ హయాంలో సవాంగ్, రాజేంద్రనాథ్ రెడ్డి తరహాలో విచ్చలవిడిగా వ్యవహరించే అవకాశం మాత్రం ఉండదని గుర్తు చేస్తున్నారు.

# బాబు క్యాబినెట్‌లోకి నాగబాబు!?

- మంత్రి పదవిని నాగబాబుకు కేటాయించాలని నిర్ణయం!
- త్వరలోనే అధికారికంగా రానున్న ప్రకటన



అమరావతి,ప్రజాభూమి

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నటుడు నాగబాబును రాజ్యసభకు పంపుతారనే ప్రచారం ఇటీవల జోరుగా సాగింది. రాష్ట్రంలో ఖాళీ అయిన మూడు స్థానాల్లో ఒకటి నాగబాబుకు ఇస్తారని ఊహాగానాలు వెలువడ్డాయి. కానీ, మూడు సీట్లకు వేరే అభ్యర్థులను ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయనకు మంత్రి పదవి దక్కనున్నట్లు తెలిసింది. నాగబాబును మంత్రివర్గంలోకి చంద్రబాబు తీసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏపీలో ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం 25 మందిని క్యాబినెట్‌లోకి తీసుకొవచ్చు. ప్రస్తుతం 24 మంది మంత్రులు ఉన్నారు. ఇందులో జనసేన నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, బీజేపీ నుంచి ఒకరికి మంత్రిగా అవకాశం దక్కింది. ఇప్పుడు ఏపీ క్యాబినెట్‌లోకి నాగబాబును కూడా తీసుకోనున్నట్లు సమాచారం. మిగిలిన ఆ ఒక్క మంత్రి పదవిని నాగబాబుకు కేటాయించాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై త్వరలోనే అధికార ప్రకటన రానున్నట్లు సమాచారం.

# కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ ద్రోహులు

- తెలంగాణ సంస్కృతిపై మరోసారి దాడి చేసే ప్రయత్నం
- విజయోత్సవాల్లో ఎక్కడా తెలంగాణ సంస్కృతి కనిపించలేదు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శ



హైదరాబాద్,ప్రజాభూమి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ సంస్కృతిపై మరోసారి దాడి చేసే ప్రయత్నం జరుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. నిన్న విజయోత్సవాల్లో తెలంగాణ సంస్కృతి కనిపించలేదన్నారు. నిన్న కనీసం ఏ ఒక్కరిలోనైనా ఉద్యమ భావోద్వేగాలు కనిపించాయా ఈ సంబరాల్లో ఎవరైనా జై తెలంగాణ అని నినదించారా అని ప్రశ్నించారు. ద్రోహుల చెంత చేరి తెలంగాణ తల్లికి మోసం చేయవద్దన్నారు. పార్టీ గుర్తు ప్రచారం కోసం కాంగ్రెస్ తల్లిని ఆవిష్కరించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ ద్రోహులు... తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడమనే సామెతకు వారసులని జగదీశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా అక్కడ పెట్టిన పాట ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ వారిని నిలువెత్తున చీల్చినా... వారి రక్తంలో ఎక్కడా తెలంగాణ ఆత్మ కనిపించదన్నారు. తెలంగాణ చరిత్రను పాతాళానికి తొక్కేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ యాసను విలన్ భాషలా... 'తెలంగాణ' అంటేనే అసహ్యించుకునే ఒక పదంలా, శాసనసభలో 'తెలంగాణ' అనే మాటనే నిషేధించే స్థాయికి వెళ్లారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అప్పట్లో ఏదో మత్తులో పడి తెలంగాణను ఏపీలో కలిపారని, ఇప్పుడు కూడా వనరులను దోచుకునే మత్తులో పడి తెలంగాణను నామరూపాలు లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాన్నారు.

# అదానీ నిరసనలో కాంగ్రెస్ ద్వంద వైఖరి

- రాహుల్ జీ మీ అడుగుజాడల్లోనే మేము
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్‌ను సూటీగా ప్రశ్నించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, ప్రజాభూమి

అదానీ వ్యతిరేక నిరసనల్లో కాంగ్రెస్ ద్వంద్వవైఖరి పాటిస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. పార్లమెంట్‌లో ఒకలా, తెలంగాణ అసెంబ్లీలో మరోలా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'రాహుల్ జీ ఇది ఎలాంటి వంచన.. పార్లమెంట్‌లో అదానీ ఫొటో ఉన్న టీషర్ట్ ధరించడం మీకు సరైనదే అయితే.. మీ అడుగుజాడల్లో నడిచి తెలంగాణ అసెంబ్లీలో అదానీ రేవంత్ వ్యవహారాన్ని బయటపెట్టడానికి మాకు ఎందుకు అనుమతి లేదు.. దీనికి సమాధానం చెప్పండి' అంటూ కేటీఆర్ నిలదీశారు. ఈ మేరకు రాహుల్.. మోదీ అదానీ చిత్రాలతో ఉన్న టీషర్ట్‌లను ధరించిన ఫొటోలను ట్వీట్‌కు జతచేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

# జడ్పీటీసీ నుంచి రాజ్యసభ వరకు బీద ప్రస్థానం

నెల్లూరు, ప్రజాభూమి

బీద మస్తాన్‌రావు నెల్లూరు జిల్లాకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త. బీఎమ్మార్‌గా ప్రసిద్ధుడైన ఆయన రొయ్యల వ్యాపారంలో ఉన్నారు. 1958 జులై 2న జన్మించారు. బీసీ వర్గానికి చెందిన ఆయన... మొదట చెన్నైలోని ఒక హోటల్ గ్రూప్‌లో ÷నాన్షియల్ మేనేజర్‌గా పనిచేశారు. అనంతరం రొయ్యల వ్యాపారంలో ప్రవేశించి అంచెలంచెలుగా ఎదిగారు. 2001లో రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన బోగోలు మండలం నుంచి జడ్పీటీసీ సభ్యుడిగా తెదేపా తరఫున గెలిచారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో అల్లూరు నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2009లో కావలి నుంచి తెదేపా తరఫున గెలిచారు. 2019లో నెల్లూరు లోక్‌సభ స్థానం నుంచి తెదేపా అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపా లయ్యారు. ఆ తర్వాత వైకాపాలో చేరి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

# అమరావతి పనులకు ప్రభుత్వం ఆమోదం

- 20 సివిల్ పనులకు రూ. 11,467 కోట్ల మేర వ్యయం

అమరావతి,ప్రజాభూమి

రాజధాని అమరావతిలో చేపట్టాల్సిన పనులకు ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఆర్డీఏ ఆమోదించిన 20 సివిల్ పనులకు ఆమోదముద్ర వేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాజధాని పరిధిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ.11,467 కోట్ల మేర వ్యయం అవుతుందని ప్రభుత్వం పేర్కొంది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులు చేపట్టేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణం పూర్తికి నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. న్యాయమూర్తులు, మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసం నిధుల మంజూరుకు ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ, రాజధాని పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం ఈ నిధుల్ని వెచ్చించాలని నిర్ణయించింది. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు వెడల్పు చేయటంతో పాటు శాఖమూరు, నీరుకొండ వద్ద రిజర్వాయర్ నిర్మాణం కోసం సీఆర్డీఏ రూ.1585 కోట్లు వెచ్చించనుంది. హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టులో భాగంగా 12 టవర్లుతో 1200 అపార్ట్‌మెంట్ల నిర్మాణం కోసం రూ.984 కోట్లు కేటాయించింది

ప్రజాభూమి




## బాక్సింగ్ డే టెస్టుకు ఫుల్ క్రేజ్

### ..అప్పుడే లక్ష టికెట్లు సోల్డ్!

బోర్డర్- గావస్కర్ ట్రోఫీ 2024 రసవత్తరంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 26న ప్రారంభం కానున్న బాక్సింగ్ డే టెస్టుకు ఫుల్ క్రేజ్ ఏర్పడింది. మెల్‌బోర్న్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ స్టేడియం సీటింగ్ కెపాసిటీ లక్షకుపైనే! అయితే ఈ మ్యాచ్‌కు ఉన్న డిమాండ్ వల్ల, ప్రారంభానికి ఇంకా 15 రోజుల సమయం ఉన్నప్పటికీ డే- 1 టికెట్లు సోల్డ్ ఔట్ అయ్యాయి. తొలి రోజుకు సంబంధించి అందుబాటులో ఉన్న పబ్లిక్ టికెట్లన్నీ అమ్ముడైనట్లు క్రికెట్ ఆస్ట్రేలియా సోషల్ మీడియాలో వెల్లడించింది. అలాగే డిసెంబర్ 24న స్వల్ప సంఖ్యలో డే 1 టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొంది. యాషెస్ కాకుండా ఇతర జట్ల టెస్ట్ మ్యాచ్‌కు ఇంత భారీగా మొత్తంలో టికెట్లు అమ్ముడవడం ఇదే తొలిసారి కావడం విశేషం. కాగా, క్రికెట్‌లో క్రిస్మస్ తర్వాతి రోజు ప్రారంభమయ్యే టెస్టు (బాక్సింగ్ డే టెస్టు) అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తారు. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్టుకు కూడా స్టేడియానికి ప్రేక్షకులు పోటెత్తారు. రెండున్నర రోజుల్లో ముగిసిన ఈ టెస్టుకు మొత్తం 1,35,012 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. ఇక 5 మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భాగంగా పెర్త్ టెస్టులో టీమ్‌ఇండియా ఘన విజయం సాధించగా, అడిలైడ్ టెస్టులో ఆసీస్ గెలిచింది. దీంతో సిరీస్ 1 - 1తో సమం అయ్యింది.

# బుమ్రా కంటే షమీనే బెటర్



టీమ్‌ఇండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమిపై వెస్టిండీస్ దిగ్గజ పేసర్ ఆండీ రాబర్ట్స్ ప్రశంసలు కురిపించాడు. యార్కర్ కింగ్ జస్ప్రీత్ బుమ్రా ఎక్కువగా వికెట్లు పడగొట్టినా షమీనే కంప్లీట్ ప్యాకేజీ అని పేర్కొన్నాడు. షమీకి బౌలింగ్ యాక్షన్‌పై కంట్రోల్ ఉండడమే కాకుండా బంతిని రెండు వైపులా స్వింగ్ చేయడం తన ప్రత్యేకత అని రాబర్ట్స్ అన్నాడు. ప్రస్తుతం టీమ్‌ఇండియాలో అతడే అత్యుత్తమ బౌలర్ అని షమీని కొనియాడాడు.'షమీ కొంతకాలంగా అత్యుత్తమ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. అయితే బుమ్రాకు దక్కినన్ని వికెట్లు షమీకి పడకపోవచ్చు. కానీ, షమీ టీమ్‌ఇండియా టాప్ క్లాస్ బౌలర్. అతడు ఓ ఫుల్ ప్యాకేజీ. జట్టులో ఉన్న మిగిలిన వాళ్లకంటే షమీ నిలకడగా రాణిస్తాడు. అతడు బంతిని స్వింగ్ చేయగలడు, సీమ్ చేయగలడు. అంతేకాకుండా బంతిని బుమ్రా కంటే ఎక్కువగా కంట్రోల్ చేయగలడు' అని రాబర్ట్స్ ఓ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించాడు. కాగా, రాబర్ట్స్ 1974- 83 మధ్య కాలంలో వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 9ఏళ్ల కెరీర్‌లో మొత్తం 47 టెస్టుల్లో 25.21 యావరేజ్‌తో 202 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం షమీ ఫామ్ అందిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలోనే సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో ఆడుతున్నాడు. సోమవారం జరిగిన ప్రీ క్వార్టర్ ఫైనల్‌లో చండీగఢ్‌పై బ్యాటింగ్‌లో రఫ్ఫాడించాడు. 17 బంతుల్లోనే 32 పరుగులు బాదాడు. ఆఖరి ఓవర్లో స్ట్రైకింగ్‌లో ఉన్న షమీ రెండు సిక్స్‌లు, ఓ ఫోర్ సహా 19 పరుగులు బాదాడు. ఇందులో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు ఉండడం విశేషం. మరోవైపు టీమ్‌ఇండియాలోకి వచ్చేందుకు షమీ తీవ్రంగా శ్రమిస్తున్నాడు. గతేడాది వన్డే వరల్డ్‌కప్‌లో గాయపడ్డ షమీ అప్పట్నుంచి టీమ్‌ఇండియాకు దూరమయ్యాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఆడతాడని ప్రచారం సాగుతోంది. అయితే బీసీసీఐ సెలక్షన్ కమిటీ కూడా షమీని ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంది. అతడు ఎంత త్వరగా పూర్తి స్థాయి ఫిట్‌నెస్ అందుకుంటే అంత తొందరగా అంతర్జాతీయ క్రికెట్‌లో రీ ఎంట్రీ ఇస్తాడు.

# టోర్నీ గెలుస్తానని రోహిత్ మాటిచ్చాడు

## - కోచ్ దినేశ్ లడ్

ఏ ఆటగాడైనా తాను ఎంచుకున్న రంగంలో రాణించాలంటే కోచ్‌ది కీలత పాత్ర. అందులోనూ చిన్ననాటి కోచ్ మరింత కీలకం. అలా టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కెరీర్ విజయవంతం అవ్వడంలో తన చిన్ననాటి కోచ్ దినేశ్ లడ్ పాత్ర అమోఘం. 2000వ సంవత్సరంలోనే రోహిత్‌లోని ప్రతిభను గుర్తించిన లడ్, తనను అత్యుత్తమంగా తీర్చిదిద్దాడు. ఆ తర్వాత 2007లో టీమ్‌ఇండియా అరంగేట్రం చేసిన హిట్‌మ్యాన్ అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. అయితే తన కెరీర్ ప్రారంభ రోజుల్లో ముఖ్య పాత్ర పోషించిన దినేశ్‌కు హిట్‌మ్యాన్ ఓ ప్రామిస్ చేశాడట. చేయడమే కాదు అది నిలబెట్టుకున్నాడు కూడా. ఈ విషయం తన కోచ్ దినేశ్ లడ్ రీసెంట్‌గా ఓ సందర్భంలో చెప్పాడు.'2023 వన్డే వరల్డ్ కప్ ఓటమి తర్వాత రోహిత్‌ను కలిశా. ఫైనల్‌లో మనం బాగా ఆడలేదు. ముఖ్యంగా నువ్వు ఔటైన తీరు, మ్యాచ్‌పై ప్రభావం చూపింది. ఆ టైమ్‌లో నీ వికెట్ పడకుండా ఉండుంటే పరిస్థితి ఇంకోలా ఉండేదేమో! కానీ, మొత్తం సిరీస్‌లో నువ్వు చాలా పాజిటివ్‌గా, జట్టు కోసం అద్భుతంగా ఆడావు' అని రోహిత్‌తో చెప్పాను. అప్పుడు రోహత్ తనకు ప్రామిస్ చేశాడట. టీ20 ప్రపంచకప్ నెగ్గి, ఆ విజయాన్ని తనకు 'గురు దక్షిణ'గా ఇస్తానని చెప్పినట్లు కోచ్ దినేశ్ తెలిపాడు. 'టీ20 వరల్డ్‌కప్ గెలుస్తామని రోహిత్ నాకు మాటిచ్చాడు. 'సర్, ప్రపంచకప్ గెలిచి మీకు గురు దక్షిణగా ఇస్తాను' అని అన్నాడు. ఫైనల్ మ్యాచ్ గెలిచిన తర్వాత నాకు ఫోన్ చేసి 'మీ ఫీజు (ట్రోఫీ) తీసుకొస్తున్నాను' అన్నాడు' అని






వాళ్లిద్దరి మధ్య జరిగిన సంభాషణ గురించి చెప్పాడు.

**నాకేం ఆశ్చర్యం అనిపించలేదు**

రోహిత్ శర్మ నాయకత్వంపై దినేశ్ ప్రశంసలు కురిపించాడు. అతడి కెప్టెన్సీలో భారత్ కప్పు నెగ్గడం తనకేమీ ఆశ్చర్యం అనిపించలేదని అన్నాడు. 'టీమ్‌ఇండియా కప్ నెగ్గడం నాకు ఆశ్చర్యంగా ఏమీ అనిపించలేదు. ఎందుకంటే రోహిత్ స్కూల్ డేస్‌లోనే జట్టుకు కెప్టెన్‌గా అద్భుతందా వ్యవహరించాడు. ఇది చెయ్, అది చెయ్ అని నేనెప్పుడూ అతడికి చెప్పలేదు'.

# 12వ గేమ్‌లో చైనా స్టార్ విజయం




వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో డిఫెడింగ్ ఛాంప్ డింగ్ లిరెన్ (చైనా) భారత యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ స్కోరును 6-6తో సమం చేశాడు. సోమవారం జరిగిన 12వ రౌండ్‌లో చైనా స్టార్ లిరెన్ గుకేశ్‌పై విజయం సాధించాడు. పదకొండో రౌండ్‌లో యువ సంచలనం గుకేశ్ విజయంతో ఆధిక్యంలోకి దూసుకెళ్లగా.. తాజాగా మ్యాచ్‌లో లిరెన్ పైచేయి సాధించాడు. ఆది నుంచే దూకుడుగా ఆడిన డిఫెండింగ్ ఛాంపియన్ గుకేశ్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. ఈ క్రమంలోనే గుకేశ్ ఓటమితో 12వ రౌండ్‌ను ముగించాడు. ఇక ఇద్దరి మధ్య ఇంకా రెండు గేమ్‌ల అటే మిగిలి ఉంది. ప్రస్తుతం వీరిద్దరూ విజయానికి 1.5 పాయింట్ల దూరంలో నిలిచారు. ముందు ఎవరూ 7.5 పాయింట్స్ సాధిస్తారో వారే విశ్వవిజేతగా అవతరిస్తారు.

# ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డుపై కన్నేసిన నితీశ్ రెడ్డి!



అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా చేతిలో భారత్ 10 వికెట్ల తేడాతో ఘోర పరాజయం చవిచూసింది. అన్ని విభాగాల్లో విఫలమై సిరీస్‌లో ఆధిక్యాన్ని 1-1తో సమం చేసుకుంది. ఓటమిపాలైనప్పటికీ భారత శిబిరంలో నితీశ్ కుమార్ రెడ్డి ప్రదర్శన ఓదార్పు ఇచ్చింది. ఈ యువ ఆల్‌రౌండర్ రెండు ఇన్నింగ్స్‌ల్లో టీమిండియా ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. ఛేదనలో నితీశ్ కుమార్ రెడ్డి 47 బంతుల్లో 42 పరుగులు చేశాడు. ఆరు ఫోర్లు, ఒక సిక్సర్ బాదాడు. మొదటి ఇన్నింగ్స్‌లో ఈ తెలుగు తేజం 54 బంతుల్లో 42 పరుగులు చేశాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు సాధించాడు. ఈ క్రమంలో నితీశ్ రెడ్డి అరుదైన రికార్డు కూడా నెలకొల్పాడు. ఏడో స్థానంలో లేదా అంతకంటే దిగువన బ్యాటింగ్ ఆర్డర్‌లో వచ్చి ఓ టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ టాప్ స్కోరర్‌గా నిలిచిన భారత నాలుగో బ్యాటర్‌గా చందు బోర్డే, ఎంఎస్ ధోనీ, రవిచంద్రన్ అశ్విన్ సరసన నితీశ్ రెడ్డి నిలిచాడు. అయితే నితీశ్ రెడ్డి మరో అరుదైన రికార్డుపై కన్నేశాడు. మరో ఆరు సిక్సర్లు సాధిస్తే ఆస్ట్రేలియాలో టెస్టు ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన పర్యాటక జట్టు బ్యాటర్‌గా నితీశ్ చరిత్ర సృష్టిస్తాడు. కంగారూల గడ్డపై సుదీర్ఘ ఫార్మాట్‌లో క్రిస్ గేల్, వివ్ రిచర్డ్స్ 12 సిక్సర్లు సాధించి సంయుక్తంగా రికార్డు కొనసాగిస్తున్నారు. కాగా, తొలి రెండు టెస్టుల్లోనే నితీశ్ ఏడు సిక్సర్లు బాదాడు. ప్యాట్ కమిన్స్, స్కాట్ బొలాండ్ బౌలింగ్‌లో రెండేసి సిక్సర్లు, మిచెల్ మార్ష్, మిచెల్ స్టార్క్, లబుషేన్ బౌలింగ్‌లో ఒక్కో సిక్సర్ బాదాడు. ఈ క్రమంలో ఇప్పటికే ఆస్ట్రేలియాలో ఫాస్ట్ బౌలింగ్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన భారత బ్యాటర్‌గా నితీశ్ రెడ్డి మరో అరుదైన ఘనత అందుకున్నాడు. పేస్ బౌలింగ్‌లో ఆరు సిక్సర్లు బాదాడు. అంతకుముందు ఈ రికార్డు జహీర్ ఖాన్, రిషభ్ పంత్, అజింక్య రహానె, రోహిత్ శర్మల పేరిట సంయుక్తంగా ఉండేది. ఈ ఆటగాళ్లంతా ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలింగ్‌లో మూడు సిక్సర్లు చొప్పున బాదారు. ఇక ఓవరాల్‌గా స్పిన్-పేస్‌లో ఆస్ట్రేలియా గడ్డపై అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్ల జాబితాలో రిషభ్ పంత్-రోహిత్ శర్మ (10), వీరేంద్ర సెహ్వాగ్ (8) టాప్-3లో ఉన్నారు. మూడో టెస్టులో కనీసం సెహ్వాగ్ రికార్డును నితీశ్ బ్రేక్ చేసే అవకాశం ఉంది. గబ్బా వేదికగా శనివారం నుంచి మూడో టెస్టు జరగనుంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 5.50 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది.

# విధ్వంసం సృష్టించిన విప్రజ్ నిగమ్



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త ఆటగాడు విప్రజ్ నిగమ్ విధ్వంసం సృష్టించాడు. ఈ బ్యాట్స్‌మెన్ తుఫాన్ ఇన్నింగ్స్ ఆడటం వల్లే యూపీ 4 వికెట్ల తేడాతో ఆంధ్రప్రదేశ్‌ను ఓడించి టోర్నీలో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. ఇరు జట్ల మధ్య ఉత్కంఠ రేపిన మ్యాచ్ జరిగింది. విప్రజ్ అలాంటి ఇన్నింగ్స్ ఆడాడు. రింకూ సింగ్ ఇన్నింగ్స్ అదిరిపోయింది. క్వార్టర్ ఫైనల్స్‌లో ఆ జట్టు ఇప్పుడు ఢిల్లీతో పోటీ పడాల్సి ఉంది. దీంతో యూపీ జట్టు 157 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగింది. ఇటువంటి పరిస్థితిలో జట్టు వికెట్ నష్టపోకుండా 70 పరుగులు చేసింది. అది కూడా 8.1 ఓవర్లలో కావడం విశేషం. అయితే, మిడిలార్డర్‌లో ఏ బ్యాట్స్‌మెన్ కూడా నిలదొక్కుకోలేకపోయాడు. దీంతో ఆ జట్టు 109 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. దీంతో మ్యాచ్‌లో ఆంధ్రా జట్టు పుంజుకుంది. ఆ తర్వాత విప్రజ్ నిగమ్‌కి రింకూ సింగ్ మద్దతు లభించింది. దీంతో జట్టు 24 బంతుల్లో 48 పరుగులు చేయాల్సి ఉంది. ఇద్దరూ మళ్లీ పరుగులు చేయడం ప్రారంభించారు. కేవలం మూడు ఓవర్లలోనే ఇద్దరూ కలిసి 48 పరుగులు చేశారు. కేవీ శశికాంత్ 17వ ఓవర్ వేసినప్పటికీ 22 పరుగులు ఇచ్చాడు. రింకూ సిక్సర్ కొట్టినా అసలు అద్భుతం మాత్రం విప్రజ్ చేసి చూపించాడు. మూడు సిక్సర్లు బాదాడు. ఈ విధంగా అతను కేవలం 8 బంతుల్లో 27 పరుగులు చేయడంతో జట్టు కేవలం 19 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. విప్రజ్ తన ఇన్నింగ్స్‌తో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. రింకూ కూడా అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి 22 బంతుల్లో 27 పరుగులు చేసింది. దీనికి ముందు విప్రజ్ కూడా బంతితో అద్భుతాలు చేశాడు. విప్రజ్ 20 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. ఆంధ్ర జట్టులో కెప్టెన్ రికీ భుయ్ 18 బంతుల్లో 23 పరుగులు చేశాడు. శశికాంత్ 8 బంతుల్లో 23 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇది కాకుండా ప్రసాద్ 22 బంతుల్లో 34 పరుగులతో అజేయంగా నిలిచాడు. చివర్లో ఆ జట్టు 2.4 ఓవర్లలో 43 పరుగులు చేసి స్కోరును 150 దాటేసింది. అయితే, ఈ ప్రయత్నం చేసినా యూపీ జట్టు లక్ష్యాన్ని ఛేదించింది. ఢిల్లీ క్యాపిటల్స్ ఈ ఆటగాడిని రూ.60 లక్షలకు కొనుగోలు చేసింది.

# బ్లాక్ అండ్ వైట్‌లో కపూర్ ఖాన్ అందం



బాలీవుడ్ అందాల ముద్దుగుమ్మ కరీనా కపూర్ సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి పాతిక సంవత్సరాలు కాబోతున్నా ఇప్పటికీ అదే అందం, ఆకర్షణతో వరుసగా సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. ఆకట్టుకునే అందం మాత్రమే కాకుండా మంచి ఫిజిక్, నటన సామర్థ్యం ఉన్న కరీనా కపూర్ ఖాన్ మరోసారి తన అందమైన ఫోటోలతో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గతంలో ఎన్నో ప్రముఖ మ్యాగజైన్ కవర్స్ పై కనిపించిన ఈ అమ్మడు ఈసారి ది హాలీవుడ్ రిపోర్టర్ మేగజైన్ పై కన్నుల విందు చేసింది. బ్లాక్ అండ్ వైట్‌లో కవర్ పిక్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. సాంప్రదాయ చీర కట్టులో నిధి ప్రముఖ బాలీవుడ్ ఫ్యాషన్ డిజైనర్ తాన్యా ఘావ్రీ డిజైన్ చేసిన ఔట్ ఫిట్‌లో అందంగా కనిపించింది. ఈ విభిన్నమైన ఔట్ ఫిట్‌లో కరీనా కపూర్ ఖాన్ మరింత అందంగా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో ఎప్పటిలాగే కరీనా ఫోటో వైరల్ అవుతోంది. హాలీవుడ్ రిపోర్టర్ కవర్‌పై గతంలో పలువురు హాలీవుడ్ స్టార్స్ కనిపించారు. ఇప్పుడు కరీనా కపూర్‌కి ఆ ఛాన్స్ రావడం అరుదైన విషయంగా చెప్పుకోవచ్చు. నాలుగు పదుల వయసులో ఇంకా యంగ్ అండ్ డైనమిక్‌గా కనిపిస్తున్న కరీనా కపూర్ పెళ్లి, పిల్లలతో సంతోషకర జీవితాన్ని సాగిస్తున్న విషయం తెల్సిందే. కపూర్ ఫ్యామిలీ నుంచి ఇండస్ట్రీలో అడుగు పెట్టిన కరీనా కపూర్ 2000 సంవత్సరంలో మొదటి సారి బాలీవుడ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పటి వరకు ఆరు సార్లు ఫిల్మ్ ఫేర్ అవార్డులను సొంతం చేసుకుంది. అంతే కాకుండా ఇండియన్ హీరోయిన్స్‌లో అత్యధిక పారితోషికం తీసుకునే ముద్దుగుమ్మల్లో టాప్ 5లోనే ఈమె ఉంటుంది అంటూ అంచనా. ఈమెతో సినిమాకు సౌత్ ఫిల్మ్ మేకర్స్ ప్రయత్నించినా పారితోషికం విషయంలో మరీ ఎక్కువ డిమాండ్ చేస్తుందనే ఉద్దేశ్యంతో పక్కన పెట్టారు. కేవలం హిందీ సినిమాలు మాత్రమే కాకుండా ఇంగ్లీష్ ప్రాజెక్ట్‌లకు సైతం ఓకే చెబుతున్న కరీనా కపూర్ ఖాన్ మరో పదేళ్లు ఇంతే అందంగా ఆకర్షణీయంగా ఉంటుంది అంటూ అభి మానులు కామెంట్స్ చేస్తు న్నారు. ఈ స్థాయిలో అందంగా బాలీవుడ్ సీని యర్ ముద్దుగుమ్మలు ఎవ రూ ఉండరు అనేది వారి అభిప్రాయం. కరీనా కపూర్ తో పాటు ఇండస్ట్రీలో అడుగు పెట్టిన చాలా మంది కనీసం కనిపించ కుండా పోయారు. కానీ ఈ అమ్మడు మాత్రం ఇంకా అత్యధిక పారితోషికం దక్కించు కుంటూ టాప్ హీరోయిన్స్ జాబితాలో నిలిచింది.

# సాంప్రదాయ చీర కట్టులో నిధి



చైతన్యతో కలిసి సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన నిధి అగర్వాల్ ఆ వెంటనే అఖిల్ సినిమా మిస్టర్ మజ్ను సినిమాలో నటించిన విషయం తెల్సిందే. బ్యాక్ టు బ్యాక్ అక్కినేని బ్రదర్స్‌తో నటించడంతో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ నిధి అగర్వాల్ టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సొంతం చేసుకోలేక పోయింది. ఆ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచినా నిధి అగర్వాల్‌కి ఆఫర్లు మాత్రం కంటిన్యూ అవుతూ వచ్చాయి. మిస్టర్ మజ్ను తర్వాత పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నటించే అవకాశం దక్కింది. రామ్‌కి జోడీగా నటించిన ఇస్మార్ట్ శంకర్ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద ఇస్మార్ట్ శంకర్ సినిమా కమర్షియల్‌గా పెద్ద విజయాన్ని సొంతం చేసుకోవడంతో టాలీవుడ్‌లో నిధి అగర్వాల్ బిజీ అయ్యింది. తెలుగుతో పాటు తమిళ్‌లోనూ ఈమె నటించే అవకాశాలు సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకోలేక పోయినా తాజాగా పవన్ కళ్యాణ్‌కి జోడీగా హరి హర వీరమల్లు సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమాలో ఈ అమ్మడు రాజకుమారి పాత్రలో కనిపించబోతుంది. ఆ విషయాన్ని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. సినిమాలతో కాస్త తక్కువ కనిపించినా సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా సినిమాలు చేస్తూ కనిపిస్తూ ఉంది. అందంతో ఆకట్టుకోవడంతో పాటు తనకు ఉన్న ఆసక్తితో మోడలింగ్‌లోనూ రాణిస్తూ వస్తోంది. ఏ ఔట్ ఫిట్ ధరించినా భలే అందంగా కనిపించే నిధి అగర్వాల్ తాజాగా సాంప్రదాయబద్దమైన చీర కట్టులో కనిపించి ప్రతి ఒక్కరిని సర్‌ప్రైజ్ చేసింది. అందమైన పట్టు చీర కట్టులో నిధి అగర్వాల్ ఆకట్టుకుంది అంటూ అంతా కామెంట్స్ చేస్తున్నారు. అందంగా ఉన్న నిధి అగర్వాల్‌కి ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాకపోవడం విచారకరం అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తో ప్రస్తుతం చేస్తున్న హరిహర వీరమల్లు సినిమా విడుదల తర్వాత కచ్చితంగా నిధి అగర్వాల్‌కి మంచి క్రేజ్ దక్కడం ఖాయం. సినిమాల్లో ఇక నుంచి బిజీ బిజీగా ఈ అమ్మడు నటించే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా యంగ్ హీరోలు, యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఈమె డేట్ల కోసం ఎదురు చూసే రోజు వస్తుంది అంటూ ఇలాంటి ఫోటోలు షేర్ చేసినప్పుడు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. ముందు ముందు నిధి అగర్వాల్ ఇదే అందంతో సోషల్ మీడియాలో సందడి చేస్తే కచ్చితంగా మరిన్ని సినిమాలు, అదీ కాకుండా ప్రముఖ స్టార్స్‌కి జోడీగా నటించే అవకాశాలు రావచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



# బీరు బిర్యాని జనాలు.. సిద్ధార్థ్ మళ్లీ టంగ్ స్లిప్..!

ఒక సినిమా ఈవెంట్ కి జనాలు వస్తే ఆ సినిమా సక్సెస్ అవుతుందా.. అదేంటి ఈవెంట్ కి జనాలు వస్తే ఎలా రిలీజ్ తర్వాత టికెట్లు తెగి కలెక్షన్స్ వస్తేనే కదా సినిమా హిట్ అయ్యేది అనుకోవచ్చు. ఐతే పుష్ప 2 ఈవెంట్ కి జనాలు వచ్చారు.. ఆ జనాల వల్ల కలెక్షన్స్ కూడా వస్తున్నాయి. ఐతే దీనిపై కోలీవుడ్ హీరో సిద్ధార్థ్ టంగ్ స్లిప్ అయ్యాడు. రీసెంట్ గా తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న సిద్ధార్థ్ పుష్ప 2 సినిమాకు బీహార్ లో అదే పాట్నాలో జరిగిన ఈవెంట్ కు వచ్చిన క్రౌడ్ గురించి మాట్లాడాడు. ఆ సినిమాకు ఉన్న క్రేజ్ పుష్ప 1 కి వచ్చిన బజ్ చూసి అక్కడికి జనాలు వచ్చారని చెబితే సరిపోయేది అలా కాకుండా మన దగ్గర ఏదైనా కన్ స్ట్రక్షన్ వర్క్ దగ్గర జేసీబీ సౌండ్ వినిపిస్తేనే జనం ఒకచోట గుమిగూడతారని అన్నాడు. అంతేకాదు మన దేశంలో జన సమీకరణ పెద్ద విషయం కాదని జనం వస్తేనే సక్సెస్ అంటే ప్రతి పొలిటికల్ పార్టీ మీటింగ్ లో చాలా మంది జనం వస్తారని. వాళ్లందరు గెలుస్తున్నారా అని అన్నాడు సిద్ధార్థ్. అంతేకాదు బీరు బిర్యాని వల్లే జనాలు రాజకీయ సభలకు వస్తారని మనం మాట్లాడుకుంటామని అన్నారు. మన దేశంలో జనం గుముగూడటం ఒక సాధారణ విషయమని అన్నారు. ఐతే జనం రావడం సిద్ధార్థ్ అన్నట్టుగా కామనే అయినా అవి కలెక్షన్స్ రూపంలో మారాలంటే మాత్రం అది పుష్ప 2 అయ్యుండాలని అతని మీద రివర్స్ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు. తన సినిమా ప్రమోషన్స్ లో ఏదో ఒక మాట అది కావాలని అంటాడో లేదా అలా ఫ్లోలో వచ్చేస్తుందో కానీ సిద్ధార్థ్ చేసే కామెంట్స్ ఒక్కోసారి ఆడియన్స్ కి రుచించవు. పాన్ ఇండియా లెవెల్ లో పుష్ప 2 చేస్తున్న సంచలనాలు చూసి కూడా సిద్ధార్థ్ ఈ కామెంట్స్ చేయడం అతని అమాయకత్వాన్ని తెలియచేస్తుంది. అంతకుముందు కూడా తన మిస్ యు సినిమాను పుష్ప 2 కి వన్ వీక్ బిఫోర్ రిలీజ్ చేయాలని ప్లాన్ చేయగా వారం తర్వాత పుష్ప 2 వస్తుంది దాని గురించి మీ స్పందన ఏంటని సిద్ధార్థ్ ని అడిగితే నా సినిమా వల్ల పుష్ప 2 భయపడాలి కానీ తనకేం లేదని అన్నాడు. తీరా చూస్తే పుష్ప 2 వైబ్ చూసి సినిమా రిలీజ్ వాయిదా వేసుకున్నారు. మరి మైక్ పట్టుకుంటేనో.. ఏదో మీడియా అటెన్షన్ ను లాగేసుకోవాలనో ఇలాంటి కామెంట్స్ చేయడం తప్ప అనవసరమైన ఇష్యూస్ లో సిద్ధార్థ్ ఇన్వాల్వ్ అవ్వడం అతనికి అలవాటుగా మారిందని చెప్పొచ్చు.

# సక్సెస్ లేని మరో దర్శకుడితో గోపిచంద్



మాస్ ఫాలోయింగ్ గట్టిగానే ఉన్నా కూడా గోపిచంద్ సరైన ట్రాక్ లో వెళ్లడం లేదనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఎలాంటి సినిమా చేసినా కూడా బాక్సాఫీస్ వద్ద దారుణంగా డిజాస్టర్ అవుతున్నాయి. అతని కటౌట్ కి మాస్ ఇమేజ్ కి ఈపాటికే వంద కోట్ల హీరో అవ్వాలి. కానీ గోపిచంద్ దురదృష్టం ఏమిటో గాని సరైన హిట్స్ పడడం లేదు. దానికి తోడు కమర్షియల్ ఫార్మాట్ లో ఎక్కువగా సినిమాలు చేయడం ఆడియెన్స్ కు కూడా నచ్చడం లేదు. ఇక గోపీచంద్ ప్రస్తుతం తన కెరీర్‌లో కొత్త దిశగా ప్రయాణం చేయాల్సిన అవసరం ఉంది. ఇటీవల ఆయన చేసిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోయాయి. 'భీమా'తో కొంత ఊరట పొందిన గోపీచంద్, 'విశ్వం'తో మళ్లీ ఒడిదొడుకులకు గురయ్యారు. ఈ నేపథ్యంలో గోపిచంద్ ట్రాక్ మార్చినట్లు తెలుస్తోంది. ఇటీవల యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై 'జిల్' డైరెక్టర్ రాధాకృష్ణతో ఓ సినిమా ప్లాన్ చేసినా, కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ ఇంకా సెట్స్ పైకి రావడం లేదు. ఇప్పుడు గోపీచంద్ ముందుకు మరో ఆసక్తికరమైన కథ వచ్చింది. 'ఘాజీ' వంటి విభిన్న కథా చిత్రంతో ఆకట్టుకున్న దర్శకుడు సంకల్ప్ రెడ్డి, గోపీచంద్‌ను కలిసి తన కొత్త కథను వినిపించారని తెలుస్తోంది. గోపీచంద్‌కు ఆ కథ చాలా బాగా నచ్చడంతో, ఈ ప్రాజెక్ట్ త్వరలోనే అధికారికంగా ప్రారంభమయ్యే అవకాశం ఉందట. సంకల్ప్ రెడ్డి గతంలో 'ఘాజీ'తో మంచి గుర్తింపు పొందినా వరుణ్ తేజ్ తో చేసిన 'అంతరిక్షం' డిజాస్టర్ అయ్యింది. ఇక ఆ తరువాత 'ఐబీ-71' సినిమా ఆశించిన విజయాన్ని అందించలేకపోయింది. దీంతో అతను గత రెండేళ్ళ నుంచి ఖాళీగానే ఉన్నాడు. ఈసారి ఎలాగైనా మంచి సక్సెస్ తో ఫామ్ లోకి రావాలని చూస్తున్నాడు. ఇప్పుడు సంకల్ప్ కూడా యువ దర్శకుడు గోపీచంద్ కోసం ఓ కొత్త కాన్సెప్ట్‌తో సిద్ధమయ్యారని సమాచారం. ఈ కథ నేషనల్ లెవెల్ ఆడియెన్స్ కు కనెక్ట్ అయ్యే అంశాలు ఉంటాయని తెలుస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాత చిట్టూరి శ్రీనివాస్ నిర్మించబోతున్నారు. 'విశ్వం' తరువాత గోపీచంద్ లైన్ లోకి రెండు కథలను అనుకున్నప్పటికి ఇప్పుడు సడన్ గా ట్రాక్ మారింది. ఇదే సమయంలో గోపీచంద్ తన కథల ఎంపికలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. సంకల్ప్ రెడ్డికి కూడా ఇది ఒక కీలక ప్రాజెక్ట్‌గా మారింది. ఈ సినిమాతో తన జాతకాన్ని మార్చుకోవాలని సంకల్ప్ ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక త్వరలోనే ఒక అప్డేట్ ద్వారా ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి వివరాలను తెలియజేయనున్నారు.

# అప్పుడు చిరుతో ఇప్పుడు చరణ్‌తో



టాలీవుడ్‌లో బాలీవుడ్ స్టార్ల ప్రవేశం ఆసక్తిని కలిగిస్తోంది. అమితా బచ్చన్, సల్మాన్ ఖాన్, బాబి డియోల్, అర్జున్ రాం పాల్, నీల్ నితిన్ ముఖేష్ లాంటి స్టార్లు గతంలో తెలుగు సినిమాల్లో నటించారు. అమితాబ్, బాబి డియోల్ ఇటీవల వరుసగా సౌత్ సినిమాలకు ప్రాధాన్యతనిస్తున్నారు. కల్కి 2898 ఏడిలో అమితాబ్ నటించారు. తదపరి ఈ సినిమా సీక్వెల్‌లోను ఆయన కనిపిస్తారు. మరోవైపు బాబి డియోల్ యానిమల్, కంగువ తర్వాత బాలకృష్ణ సినిమాలో కనిపించనున్నారు. ఇదిలా ఉండగానే సల్మాన్ ఖాన్ తన స్నేహితుడు రామ్ చరణ్ సినిమాలో నటించనున్నాడని కథనా లొస్తున్నాయి. ఉప్పెన ఫేం బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న స్పోర్ట్స్ డ్రామాలో ఓ కీలక పాత్రలో నటిస్తాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. సల్మాన్ గతంలో మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ లో నటించారు. ఈ మూవీ కోసం చరణ్ స్వయంగా సల్మాన్ ఖాన్‌ని సంప్రదించగా, అతడు కాదనలేకపోయాడు. చిరంజీవి- చరణ్‌లకు సల్మాన్ ఖాన్ అత్యంత సన్నిహితుడు. ఇరు కుటుంబాల నడుమా మంచి సాన్నిహిత్యం ఉంది. సల్మాన్ చిరు కుటుంబం ఆతిథ్యం ఇస్తుంది. అలాగే ముంబై వెళితే చరణ్ తప్పనిసరిగా సల్మాన్ ని కలుస్తుంటారు. అంత మంచి బాండింగ్ ఉంది గనుక.. ఇప్పుడు చరణ్- బుచ్చిబాబు చిత్రంలోను సల్మాన్ నటించేందుకు అభ్యంతరం చెప్పరని గుసగుస వినిపిస్తోంది. సల్మాన్ ఖాన్ స్థాయికి తగ్గ పవర్ ఫుల్ పాత్రను బుచ్చిబాబు తీర్చిదిద్దారట. అయితే సల్మాన్ కి కథను నేరేట్ చేసారా లేదా? అన్నది వేచి చూడాలి. మైసూర్ లో ఇటీవలే మొదటి షెడ్యూల్ ని ప్రారంభించిన చిత్రబృందం ప్రస్తుతం హైదరాబాద్ కి షూటింగ్ ని షిఫ్ట్ చేసిందని కథనాలొస్తున్నాయి. చరణ్ సినిమాలో సల్మాన్ ఖరారైతే, గాడ్ ఫాదర్ తర్వాత నేరుగా రెండో తెలుగు సినిమాకి సల్మాన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్టే.